




# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక








సంపుటి: 3 సంచిక: 227, పేజీలు - 09

బుధవారం, నవంబర్ 22, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati


# బర్రెలక్కపై దాడి

- కొల్లాపూర్ స్వతంత్ర అభ్యర్థి బర్రెలక్కపై దాడి - గుర్తు తెలియని వ్యక్తులు తన తమ్ముడిపై దాడి
- బోరున విలపించిన బర్రెలక్క - నేనేం పాపం చేశానంటూ ఆవేదన






**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు కీలక దశకు చేరుకుంటున్న సమయంలో సంచలన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ఎన్నికల్లో భాగంగా కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి నిరుద్యోగుల తరపున స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థిగా బర్రెలక్క అలియాస్ శిరీష నిలబడిన విషయం తెలిసిందే. అయితే నామినేషన్ వేసినప్పుడు ఒంటరిగా ఉన్న బర్రెలక్కకు ఇప్పుడు నిరుద్యోగుల నుంచి పెద్ద ఎత్తున మద్దతు వస్తోంది. అయితే పోలింగ్ సమయం కూడా దగ్గరపడుతున్న సమయంలో బర్రెలక్క ప్రచారంలో వేగం పెంచింది. ఈ నేపథ్యంలోనే ఆమెపై దాడులు కూడా జరుగుతున్నాయి. ప్రచారంలో భాగంగా కొల్లాపూర్ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం వెన్నచర్ల గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న సమయంలో కొందరు గుర్తు తెలియని వ్యక్తులు బర్రెలక్కతో పాటు ఆమె సోదరునిపై దాడి చేశారు. ఈ దాడిలో ఆమె తమ్ముడిని కొట్టారు. ఈ దాడిని గమనించిన మిగతావాళ్లు ఆ దుండగులను బెదిరించటంతో అక్కడి నుంచి పారిపోయారు. ఈ దాడిలో బర్రెలక్కకు ఎలాంటి హాని జరగలేదు. అయితే దాడిని తలుచుకుని బర్రెలక్క బోరున విలపించారు. తాను ఏం పాపం చేశానని ఇలా దాడులు చేస్తున్నారంటూ కన్నీరు పెట్టుకుంది. తన తమ్ముని తన కళ్ల ముందే కొట్టారని చెప్పుకొచ్చింది. వెంటనే పోలీసులకు ఈ దాడి విషయాన్ని చెప్పగా హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకున్నారు. అయితే బర్రెలక్కపై దాడిని ఖండిస్తూ నిరుద్యోగ యువత ఆందోళనకు దిగారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికల్లో పోటీ చేస్తూ ప్రచారం చేసుకుంటుంటే ఇలా రౌడీయిజం చేయటమేంటని నిలదీస్తున్నారు. బర్రెలక్కకు ప్రొటెక్షన్ కల్పించాలని పోలీసులను డిమాండ్ చేస్తున్నారు. ఓట్లు చీల్చుతాననే భయంతోనే తనపై కొంత మంది రాజకీయ నాయకులు దాడి చేపించారని బర్రెలక్క ఆరోపించింది. అయితే దాడి చేసింది ఏ పార్టీ వాళ్లు అన్నది తెలిదయని చెప్పింది. రాజకీయాలు అంటేనే రౌడీయిజం అని చాలా మంది అనేవారని కానీ ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగుల కోసం పోరాడటానికి వస్తే తనపై ఇలా దాడులు చేస్తున్నారని కన్నీళ్లు పెట్టుకుంది. నామినేషన్ వేసిన రోజు నుంచి ఇప్పటి వరకు తనకు ఎన్నో బెదిరింపు కాల్స్ వస్తున్నాయని అయినా ఇప్పటివరకు తాను ఎవరి పేరు కూడా బయటపెట్టలేదని చెప్పింది. పోలీసులు తనకు తనకు మద్దతుగా నిలుస్తున్న వాళ్లకు రక్షణ కల్పించాలని బర్రెలక్క డిమాండ్ చేసింది.


### ప్రచారంలో దూసుకెళ్తున్న బర్రెలక్క



ఎన్నికల కమిషన్ స్వతంత్ర అభ్యర్థి శిరీషకు విజిల్ గుర్తు కేటాయించారు. శిరీష ఎన్నికల్లో పోటీ చేస్తున్న విషయం తెలిసి తెలంగాణతో పాటు ఏపీలోనూ బర్రెలక్కకు క్రేజ్ పెరిగింది. నిరుద్యోగులు చందాలు వేసుకుని నియోజకవర్గంలో ఆమె విజయం కోసం ప్రచారం చేస్తున్నారు. బర్రెలక్క మీద చేసిన పాట సైతం వైరల్ గా మారడంతో యువత నుంచి ఆమెకు మంచి రెస్పాన్స్ రావడంతో ప్రచారంలో దూసుకెళ్లింది. నియోజకవర్గంలో నిన్నటినుంచి బర్రెలక్క విషయం మరింత పాపులర్ అయిన క్రమంలో వారిని భయభ్రాంతులకు గురిచేసేందుకు ఎన్నికల ప్రచారంలో ఆమె సోదరుడిపై దాడి జరిగిందని స్థానికులు చెబుతున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా శిరీష పోటీ చేస్తోంది. ఆమె ఎన్నికల ప్రచారం కోసం పుదుచ్చేరి ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి, మాజీ మంత్రి మల్లాడి కృష్ణారావు శనివారం రూ.లక్ష విరాళం పంపించారు. ఈ సందర్భంగా ఆమెకు తన అభినందనలు తెలిపారు.

# జమిలితో అందరికి ప్రయోజనమే

- తేల్చేసిన కమిటీ ఛీఫ్ రామ్ నాథ్ కోవింద్



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికల నిర్వహణకు కేంద్రం, ఎన్నికల కమిషన్ మల్లగుల్లాలు పడుతున్నాయి. ఓవైపు వీటి నిర్వహణ వల్ల ప్రయోజనం ఉంటుందని అందరూ చెప్తున్నా కేంద్రం మాత్రం తన రాజకీయ అవసరాల్ని దృష్టిలో ఉంచుకుని జాగ్రత్తగా అడుగులేస్తోంది. ఓవైపు ఈసీ తాము జమిలి ఎన్నికల నిర్వహణకు సిద్ధంగానే ఉన్నట్లు తేల్చేసింది. అటు లా కమిషన్ మాత్రం కాస్త సమయం పడుతుందని వెల్లడించింది. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలపై కేంద్రం నియమించిన కమిటీ ఛైర్మన్, మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ మంగళవారం కీలక వ్యాఖ్యలు చేశారు. జమిలి ఎన్నికలతో ఎవరికి ప్రయోజనం ఉంటుందని అడిగితే కేంద్రం, ఈసీ, లా కమిషన్, చివరికి జమిలి ఎన్నికల కమిటీ కూడా అందరికీ అంటున్నాయి. జమిలి ఎన్నికలతో భారీగా ప్రజాధనం, సమయం ఆదా అవుతాయని, కాబట్టి ఇవి అందరికీ ప్రయోజనం చేకూరుస్తాయని చెబుతున్నారు. కానీ ఇవాళ జమిలి ఎన్నికల కమిటీ ఛైర్మన్ రామ్ నాథ్ కోవింద్ మరో అడుగు ముందుకేసి ఏ పార్టీకి వీటితో ప్రయోజనం ఉంటుందో కూడా చెప్పేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలకే జమిలి ఎన్నికలతో ప్రయోజనం ఉంటుందని మాజీ రాష్ట్రపతి కూడా అయిన రామ్ నాథ్ కోవింద్ తేల్చిచెప్పేశారు. అది బీజేపీ కావొచ్చు, కాంగ్రెస్ కావొచ్చు, కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకే జమిలి ఎన్నికలకు లబ్ధి చేకూరుతుందని అసలు విషయం చెప్పేశారు. దీంతో ఇప్పుడు రామ్ నాథ్ కోవింద్ వ్యాఖ్యలు

6లో ▶

## ఏపీలో బీసీ నినాదం

- 90 సీట్లు ఇవ్వాల్సిందే



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో బీసీ నినాదం ఊపందుకుంటోంది. బీసీలకు రాజ్యాధికారం కావాలని కూడా ఆ సామాజిక వర్గానికి చెందిన నాయకులు నినదిస్తున్నారు. బీసీలు మొత్తం రాష్ట్ర జనాభాలో యాభై శాతం పైగా ఉన్న బీసీలకు సీట్ల విషయంలో కూడా పూర్తి న్యాయం చేయాలన్న డిమాండ్ నానాటికీ పెరుగుతోంది. జనాభా ప్రాతిపదికన బీసీలకు 90 అసెంబ్లీ సీట్లు ఇవ్వాల్సిందే అని అంటున్నారు. ఏపీ అసెంబ్లీలో 175 సీట్లు ఉన్నాయి. దాంతో తొంబై సీట్లను బీసీలకు రాజకీయ పార్టీలు కేటాయించాలని అంటున్నారు. అలాగే

6లో ▶

## బోర్లకు మీటర్లు ఫిక్స్ చేయలేదు..

- అందుకే నిధులు కట్ చేశాం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** 2014లో ఆంధ్రా తెలంగాణ విభజన జరిగినప్పుడు తెలంగాణ వద్ద చాలా సొమ్ము ఉండేదని, అలాంటి రాష్ట్రాన్ని కేసీఆర్ సర్కార్ అప్పుల రాష్ట్రంగా మార్చారని కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ విమర్శించారు. తెలంగాణలో ప్రభుత్వానికి రెవెన్యూ తీసుకొచ్చే ప్రాంతం హైదరాబాద్ కానీ అలాంటి తెలంగాణను రెవెన్యూ లోటుకు తీసుకొచ్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని అన్నారు. కేంద్రం తీసుకువచ్చిన పాలసీ వల్లే హైదరాబాద్ కి

6లో ▶

## ఆ మంత్రి గుడి మాన్యాలన్నీ మింగిండు

- అత్యంత అవినీతిపరుడన్న రేవంత్



**వనపర్తి (ప్రశ్న న్యూస్)** వనపర్తి జిల్లా నుంచి మంత్రిగా ఉన్న నిరంజన్ రెడ్డి గుడి మాన్యాలనూ మింగిండని అని రాష్ట్రమంతా కోడై కూస్తోందని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆయన అత్యంత అవినీతి పరుడనే ముద్ర పడిందని అన్నారు. వనపర్తి జిల్లాలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచార సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నిరంజన్ రెడ్డిపై విమర్శలు చేశారు. “చిన్నారెడ్డి నాకు పెద్దన్నలాంటి వారు ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలి.

6లో ▶

## త్రిముఖ పోటీలో లబ్ది పొందేదెవరు.?

- బీఆర్ఎస్ ను భయపెడుతున్న వ్యతిరేఖ ఓట్లు
- కాంగ్రెస్ వైపే బీఆర్ఎస్ వ్యతిరేఖ ఓట్లు
- భారీగా బీఆర్ఎస్ ఓట్లకు భారీగా గండికొట్టనున్న బీజేపీ
- త్రిముఖ పోటీలో లాభపడేదెవరు.?




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధానంగా మూడు ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీగా పోరు సాగుతోంది. కొన్ని సర్వేలు బీఆర్ఎస్‌కు మొగ్గు చూపుతుండగా, మరికొన్ని కాంగ్రెస్‌కు కొత్త ఊపు నిస్తున్నాయి. మరోవైపు బీజేపీ తగ్గేదేలే అంటోంది. దీంతో ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో చాలా నియోజకవర్గాల్లో త్రిముఖ పోరు తప్పేలా లేదు. దీంతో మూడు పార్టీల్లో ఏ పార్టీ ఎవరి ఓట్లకు గండి కొడుతుందో అన్న ఆందోళన కనిపిస్తోంది. ప్రధానంగా అధికార బీఆర్ఎస్‌కు ఈ ఆందోళణ మరింత ఎక్కువగా

6లో ▶

## ఢిల్లీకి ఏపీ సీఐడీ లీగల్ టీం

- చంద్రబాబు బెయిల్ సవాలు చేస్తూ సుప్రీంలో పిటిషన్

6లో ▶



## హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

- వీరికి ఇంటి వద్దే ఓటేసే ఛాన్స్

6లో ▶




# మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల

- ఖాతాల్లో రూ.161.86 కోట్లు జమ




**అమరావతి (ప్రశ్న న్యూస్)** అంబేద్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల్లోని మత్స్యకార కుటుంబాలకు ఏపీ ప్రభుత్వం మంగళవారం నిధులు విడుదల చేసింది. ఓఎన్జీసీ పైప్ లైన్ ద్వారా జీవనోపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు సీఎం జగన్ నిధులు విడుదల చేశారు. ఈ కార్యక్రమాన్ని సూళ్లూరుపేటలో జరుపుకోవాలని అనుకున్నా, వర్షాల తాకిడితో అక్కడికి చేరుకునే పరిస్థితి లేక, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిధులు విడుదల చేస్తున్నట్లు జగన్ తెలిపారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్ పద్ధతిలో బటన్ నొక్కి మొత్తం 23,458 కుటుంబాలకు రూ.161.86 కోట్లను ఖాతాల్లో జమ

6లో ▶

## “హస్త”వాసిపై కేసీఆర్ లెక్క

- కాంగ్రెస్ పార్టీకి ఎన్ని సీట్లొస్తాయో తేల్చేసిన కేసీఆర్
- మధిర ప్రజా ఆశీర్వాద సభలో చెప్పేసిన గులాబీ బాస్
- కేసీఆర్ లెక్క ప్రకారం కాంగ్రెస్ హవా నడుస్తుందన్నటేనని చర్చ



**మధిర (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికలు పతాకస్థాయికి చేరుకుంటున్నాయి. పోలింగ్‌కు ఇంకా తొమ్మిది రోజులు మాత్రమే ఉన్నాయి. అయితే ప్రచారానికి మాత్రం ఇంకా ఏడు రోజులు మాత్రమే మిగిలి ఉండటంతో రాజకీయ పార్టీలు జోరు పెంచాయి. ఈ క్రమంలో ప్రజా ఆశీర్వాద సభలతో నియోజకవర్గాల్లో పర్యటిస్తున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తన ప్రసంగాల్లో పదును పెంచారు. తమ సర్కారు చేసిన అభివృద్ధి, సంక్షేమంతో పాటు విపక్షాలపై కూడా గట్టిగానే విరుచుకుపడుతున్నారు. ఈ క్రమంలోనే మధిర సభలో పాల్గొన్న కేసీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని సీట్లు గెలుచుకుంటుందన్నది కేసీఆర్ తేల్చేశారు. తెలంగాణ ఏర్పాటినప్పటి నుంచి జరిగిన రెండు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వరుసగా 21, 19 సీట్లు గెలుచుకున్న విషయం తెలిసిందే. అయితే ఈసారి కూడా కాంగ్రెస్ 20 సీట్లే గెలుచుకుంటుందని కేసీఆర్ స్పష్టం చేశారు. పూర్తి మెజార్టీ బీఆర్ఎస్ పార్టీకి వస్తుందని అందులో ఎలాంటి అనుమానం లేదని వెల్లడించారు.

6లో ▶

# కారు గుర్తుకే ఓటేద్దాం ఆరెకపూడి గాంధీ నే గెలిపిద్దాం

**- శేరిలింగంపల్లి లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం**

**- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ కుమారుడు పృథ్వీ గాంధీ**

**-అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామన్న బీఆర్ఎస్ పార్టీ అభిమానులు**







**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని బొటానికల్ గార్డెన్స్ లో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ కుమారుడు పృథ్వీ గాంధీ తో పాటు కోడలు శ్రీమతి భార్గవి. ఈ సందర్భంగా శ్యామల పృథ్వీ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మహిళ పక్షపాతి అని మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టినారు అని,ఆసరా పింఛన్లు, కల్యాణ లక్ష్మీ షాది ముబారక్, ఒంటరి మహిళల కు పింఛన్లు,కేసీఆర్ బీమా ప్రతి ఇంటికి ధీమా అని, అందరికి సన్న బియ్యం ,అసరా పెన్షన్ల పెంపు,దివ్యాంగుల పెన్షన్ పెంపు,400 రూపాయల గ్యాస్ సిలిండర్ ఇవ్వడం మహిళలకు పెద్ద ఉపశమనం అని, ఆరోగ్య శ్రీ గరిష్ట పరిమితి 15 లక్షల పెంపు చేయడం గొప్ప విషయం అని ,లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు , అర్హులైన పేద మహిళలదరికి ప్రతి నెల 3,000 రూపాయలు జీవనాధారం అందించడం గొప్ప విషయం అని ,రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో గెలిస్తే వచ్చే ఐదేండ్ల కాలంలో ప్రజల సంక్షేమం, అభివృద్ధి చేయబోయే పూర్తి ప్రణాళికను వివరించారు. కేసీఆర్ బీమా పేరుతో కొత్త స్కీమ్ అమలు చేసి ప్రజలందరికీ రూ.5 లక్షల చొప్పున కేసీఆర్ బీమా, తెల్ల రేషన్ కార్డుదారులందరికీ సన్నబియ్యం, ఆసరా పింఛన్ కు దశల వారీగా నెలకు రూ.5 వేలకు పెంపు వంటి పలు కీలక హామీలు ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్ కృతజ్ఞతలు తెలియచేసారు. దళిత బంధు, రైతు బంధు, కొనసాగించడం, మైనార్టీల సంక్షేమానికి బడ్జెట్ పెంచడం, మైనార్టీలకు జూ.కాలేజీలను డిగ్రీ కాలేజీలుగా అప్ గ్రేడ్ చేయడం వంటి నిర్ణయాలు ప్రజలకు ఎంతగానో ఉపయోగపడతాయని పృథ్వీ గాంధీ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ,మంత్రి కేటీఆర్ సహకారంతో ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ అభివృద్ధి, సంక్షేమం అనే నినాదంతో 9 వేల కోట్ల రూపాయల నిధులతో శేరిలింగంపల్లి,నియోజకవర్గం ను అభివృద్ధి చేశారని , రాబోయే ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ విజయమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం అని, ముఖ్యమంత్రి కేసీఆర్, నాయకత్వంలో రాష్ట్రంలోని పేదలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్ పార్టీ కి శ్రీరామ రక్ష అని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ తొమ్మిది ఏండ్లలో చేసిన అభివృద్ధి ,సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అడుగుతున్నట్లు పృథ్వీ గాంధీ తెలియచేసారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ఎనలేని కృషి చేశారని, వరద ముంపు కు విముక్తి కలిపించారు అని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు,కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరికల జోరు

**- ముచ్చటగా మూడోసారి అధికారం బీఆర్ఎస్ పార్టీదే**

**- బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలకు ఆకర్షితులై భారీగా చేరికలు**

**- ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ ని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్న కార్యకర్తలు**






**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని సాయి నగర్,యూత్ కాలనీలోని బిజెపి పార్టీకి చెందిన మోచి సంఘం సభ్యులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు అక్తర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి బీఆర్ ఎస్ పార్టీ లోకి సాదరంగా ఆహ్వానించిన ప్రభుత్వ విప్ ఆరెక పూడి గాంధీ.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ను ఎంతగానో అభివృద్ధి చేశామని, రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసు తో ఆశీర్వదించాలని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. పార్టీ కి కార్యకర్తలే పట్టుకొమ్మలు అని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని , ఈరోజు యువత అంతా బీఆర్ఎస్ వైపే ఉంది అని,యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని, చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని, మీకు అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటాను అని ప్రభుత్వ విప్ గాంధీ తెలియచేసారు. ప్రతి ఒక్కరం కష్టపడి బంగారు తెలంగాణలో భాగస్వాములం అవుదామని ప్రభుత్వ విప్ గాంధీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ లో చేరిన ముఖ్య నాయకులు మోచి సంఘం సభ్యులు శివ ఠాకూర్ , మాధవ్, నందవ్, తదితరులు పాల్గొన్నారు.

# గంగపుత్రుల రాజకీయ వాటా ఇవ్వాల్సిందే

**: తోకల రమేశ్ గంగపుత్ర**

**సాంప్రదాయ మత్స్యకారులతో నడిచే వారికే ఓట్లేస్తామని స్పష్టం**

**దుబ్బపల్లిలో నీలి జెండా ఎగురవేసిన గంగపుత్రులు**

**హాజరైన మహిళలు, అఖిల భారత గంగపుత్ర మహాసభ నాయకులు**



**మంథని (ప్రశ్న న్యూస్)** పెద్దపల్లి జిల్లాలోని మంథని మండలం దుబ్బపల్లి, బెస్తపల్లి గ్రామాలు అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని నిర్వహించుకున్నాయి. ఈ మేరకు గంగపుత్ర పితామహా భీష్ముడ్ని స్మరించుకున్నారు. ఇదే సమయంలో కులదైవం గంగమ్మ తల్లికి పూలతో అలంకరించి పసుపు కుంకుమ సమర్పించారు. అనంతరం జెండా ఎగరవేశారు.

### గంగపుత్రుల పక్షాన నిలబడిన వారికే మద్ధతిస్తాం..

ఏటా నవంబర్ 21న జరిగే అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవాన్ని తాము గంగపుత్ర దివస్'గా జరుపుకుంటామని అఖిల భారత గంగపుత్ర నాయకుడు తోకల రమేశ్ అన్నారు. రాజకీయంగా గంగపుత్రులను ప్రోత్సహించిన వారికే తమ మద్ధతు ఉంటుందన్నారు. గంగపుత్రుల పక్షాన నిలబడే వారినే మంథని ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామన్నారు. గెలిచిన అభ్యర్థి దుబ్బపల్లి, బెస్తపల్లి, సుందిళ్ల, చందనాపూర్, చిల్లపల్లి, ముస్త్యాల, సిరిపురం, లాంటి ప్రాంతాల్లో గంగపుత్రులు అధికంగా వెనుకబడి ఉన్నారని, ప్రభుత్వ పథకాలు, సంక్షేమ ఫలితాలు అందరికీ అందించాలన్నారు. కార్యక్రమంలో మేడి నరసయ్య,తోకల లింగయ్య, మేడి అశోక్, తోకల సాయికిరణ్, పల్లికొండ సాయి కృష్ణ, సాకపురం సంపత్, కాళ్ల సంపత్, పర్రే ఆంజనేయులుతో పాటు గంగపుత్ర మహిళలు ధర్మాజీ రాజమ్మ, గుమ్ముల లక్ష్మీ, ధర్మాజీ పద్మ, కాళ్ల గంగమ్మ, కాళ్ల స్రవంతి, కాళ్ల సుజాత, తోకల స్రవంతి, తోకల లక్ష్మీ, తోకల శ్వేత, మంచర్ల కవిత, ధర్మాజీ మమత తదితరులు పాల్గొన్నారు.

# జాతీయస్థాయి కరాటే పోటీల్లో సత్తా చాటిన మార్షల్ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు

**48 పథకాలు సాధించి కప్ సాధించిన జిల్లా క్రీడాకారులు**



**జగిత్యాల(ప్రశ్న న్యూస్)** కరీంనగర్ లోని అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 17,18,19 తేదీలలో నిర్వహించిన జాతీయ స్థాయి కరాటే పోటీలలో 15 రాష్ట్రాలకు చెందిన 1500 మంది క్రీడాకారులు పాల్గొన్న ఈ పోటీలలో జగిత్యాల ఒకినావా మార్షల్ ఆర్ట్ అకాడమీ కి చెందిన 54 మంది క్రీడాకారులు పాల్గొని 48 పథకాలు సాధించారని జగిత్యాల జిల్లా స్పోర్ట్స్ కరాటే - డో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు కటా మరియు కుమితే ( ఫైట్ ) సబ్ - జూనియర్, జూనియర్, క్యాడేట్, సీనియర్ బాలుర, బాలికల కటా, కుమితే ( ఫైట్ ) విభాగల్లో విశేష ప్రతిభ కనబర్చి పథకాలు సాధించిన విద్యార్థులను సినీహిరో సుమన్, కరాటే అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఈ శ్రీనివాస్,చైర్మన్ వసంత్ కుమార్,సీనియర్ మాస్టర్ ఎం. లింగయ్య, జిల్లా అధ్యక్షులు మర్రిపెల్లి శ్రీనివాస్,అనంతుల కాంతారావు, తిరుమల నరేష్,రాపర్తి రాము, ఆముద సంతోష్,గొల్లపల్లి శృతి తదితరులు అభినందించారు.

# అవకాశవాద రాజకీయ పార్టీలను ఓడించి నిజాయితీ విలువలను గెలిపించండి

**- నీతి నిజాయితీ బహుజన వాదానికి పట్టం కట్టండి**

**- హైదర్ నగర్ లోఎంసీపీఐయూ నాయకులు షేక్ ఇక్రాన్ ఆధ్వర్యంలో పాదయాత్ర**

**- పాల్గొన్న ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి తుడుం అనిల్ కుమార్**



**శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్)** అవినీతి అవకాశవాద రాజకీయ అభ్యర్థులను ఓడించి నీతి నిజాయితీ విలువలను గెలిపించాలని ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి తుడుం అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని రామ్ నరేష్ నగర్ లో ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థి తుడుం అనిల్ కుమార్ పాదయాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్,కాంగ్రెస్,బిజెపి పార్టీల అభ్యర్థులు విలువలకు తిలోదకాలిచ్చి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధి చేసింది ఏమీ లేదని అన్నారు. ఎంసిపిఐ యు పార్టీ మాత్రమేనని కష్టజీవులకు అండగా నిలబడి భూముల పంపిణీ,కాలనీ,బస్తీల ఏర్పాటు చేసిందని,విద్య,వైద్య సంస్థల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేశారని గుర్తు చేశారు.కానీ నేటి ఎమ్మెల్యేలు కాంట్రాక్టుల పేర్లతో కోట్లు దండుకుంటున్నారని దోపిడీ చేసిన సొమ్ముతోనే ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం, విలువల కోసం,సామాజిక న్యాయం కోసం,ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎంసిపిఐ(యు) ఎమ్మెల్యే అభ్యర్థిగా బహుజన బిడ్డగా తనను గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాళ్లు కుంభం సుకన్య, తాండ్ర కళావతి పల్లె మురళి, గ్రేటర్ హైదరాబాద్ నాయకులు ఇస్లావత్ దశరథ్ నాయక్, యార్లగడ్డ రాంబాబు,డి రంగస్వామి, బి.విమల,డివిజన్ నాయకులు,డి.నరసింహ, గూడ లావణ్య,జి.శివాని,జి. లలిత, భూసాని రవి, బి అరుణ,జయలక్ష్మి,శ్రీలత ఖాదర్ వల్లి,ఇసాక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త కేసీఆర్

**- బండారి లక్ష్మారెడ్డి**



**కాప్రా(ప్రశ్న న్యూస్)** ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి వాటిని విజయవంతంగా అమలు చేస్తూపేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, శ్రీనివాసనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సంపూర్ణ మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా మీర్ పేట్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో, మర్యాదపూర్వకంగా కలిసారు. తమ కాలనీ వాళ్లకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు,పేదలను బిఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా సహాయపడుతున్న బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# పార్టీని నమ్ముకున్న వాళ్లందరినీ రేవంత్ రెడ్డి నట్టేట ముంచాడు

**: ముత్యాల ప్రశాంత్**





**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీని నమ్ముకున్న సీనియర్ నాయకులను రేవంత్ రెడ్డి నట్టేట ముంచాడంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యాల ప్రశాంత్ మండిపడ్డారు.ఈ మేరకు మంగళవారం రామంతపూర్ డివిజన్ లోని ఓల్డ్ రామంతపూర్ కి చెందిన %×చీఖజ% యూత్ ప్రసిడెంట్ ముత్యాల ప్రశాంత్, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో 50మంది కాంగ్రెస్ పార్టీని వీడి, బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముత్యాల ప్రశాంత్ మాట్లాడుతూకాంగ్రెస్ పార్టీని నమ్ముకుని అహర్నిశలు కష్టపడి పని చేస్తూ,15సంవత్సరాల నుండి కాంగ్రెస్ జెండా మోస్తున్న మాకు సముచిత స్నానం ఇవ్వలేదన్నారు.రేవంత్ రెడ్డి మొండి వైఖరితో కార్యకర్తలందరూ చెల్లాచెదురై, క్యాడర్ లేని కాంగ్రెస్ పార్టీగా తయారైందని అవేదన వ్యక్తం చేశారు.బిఆర్ఎస్ పార్టీలో భవిష్యత్ ఉంటుందని బలంగా నమ్మతూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో పనిచేయ్యాలనే ఉద్దేశ్యంతో బిఆర్ఎస్ పార్టీలో చేరామని తెలిపారు.ఈ చేరికల కార్యక్రమంలో ముత్యాల పండు, ముత్యాల రమేష్, ఆనంద్, ముత్యాల ఐలేష్, రాజు, శేఖర్, సాయి, అజార్, శ్రీను, సంతోష్, మల్లేష్, మహేష్, శ్రీరాములు, శంకర్, పండు తదితరులు పాల్గొన్నారు.

# విశాఖకు ఉజ్వల భవిష్యత్తు

**విశాఖపట్నం** దేశంలోనే అత్యుత్తమ నగరాల్లో విశాఖపట్టణం ఒకటని, అన్ని రకాల వనరులూ కేంద్రీకృతమై ఉన్న ఈ నగరానికి ఉజ్వల భవిష్యత్తు ఉందని నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనా రాయ్ పేర్కొన్నారు. సమ్మిళిత ఆర్థిక విధానాలు, మిషన్ మోడ్ ప్రాజెక్టుల అమలు ద్వారా మరిన్ని ప్రయోజనాలు పొందేందుకు పుష్కలమైన అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. విశాఖపట్టణం ఉమ్మడి జిల్లాలో ఉన్న అభివృద్ధి అవకాశాలు, సువిశాలమైన సముద్ర తీరం, పర్యాటక ప్రాజెక్టులపై జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లిఖార్జున ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ పై ఆమె స్పందిస్తూ పలు సూచనలు చేశారు. బీచ్ టూరిజం, టెంపుల్ టూరిజంపై మరింత దృష్టి సారించాలని సూచించారు. విదేశీ పర్యాటకులను మరింత ఆకర్షించేలా, వారు ఇక్కడ ఎక్కువ రోజులు బస చేసేలా వినూత్న రీతిలో పర్యాటక ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని చెప్పారు.నీతి ఆయోగ్ గ్రోత్ హబ్ ప్రాంతీయ సమావేశం స్థానిక వీఎంఆర్డీఏ సమావేశ మందిరంలో నీతి ఆయోగ్ స్పెషల్ సెక్రటరీ అనా రాయ్, రాష్ట్ర ప్రణాళికా విభాగం సెక్రటరీ గిరిజా శంకర్ సంయుక్త ఆధ్వర్యంలో జరిగింది. విశాఖపట్టణం, విజయనగరం, అనకాపల్లి జిల్లాల కలెక్టర్లు, జీవీఎంసీ కమిషనర్, సీతంపేట ఐటీడీఏ పీవో ప్రత్యక్షంగా పాల్గొనగా శ్రీకాకుళం, అనకాపల్లి, రాజమహేంద్రవరం, కాకినాడ, అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల కలెక్టర్లు వర్చ్యువల్ విధానంలో పాల్గొన్నారు. ఆయా జిల్లాల్లో ఉన్న అభివృద్ధి అవకాశాలు, భవిష్యత్తు ప్రణాళికలపై ప్రజెంటేషన్లు ఇచ్చారు.

# నరసరావుపేట సీటు నాకే

**నరసరావుపేట** రాష్ట్రంలో వైసీపీ మరల అధికారంలోకి వస్తుందని నరసరావుపేట నుంచి తాను ఎమ్మెల్యేగా గెలిచి హ్యాట్రిక్ విజయం సాధించనున్నట్లు ఎమ్మెల్యే గోపిరెడ్డి ధీమా వ్యక్తం చేశారు. నరసరావుపేటలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ నిన్న సామాజిక బస్సు యాత్ర విజయ వంతమైనందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. నరసరావుపేట సీటు తనకే కన్ఫామ్ అయినట్లు తెలిపారు. పార్టీలో చిన్నచిన్న సమస్యలను అధిగమించి ముందుకు వెళతామని తెలియజేశారు.

# రాష్ట్రంలో కేసీఆర్, ఉప్పల్ లో బండారి లక్ష్మారెడ్డి గెలవాలని ప్రార్థిస్తున్న క్రైస్తవ సోదరులు



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఎవరు ఎన్ని చెప్పినా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయని బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి అన్నారు. ఈ మేరకు మంగళవారం, చిల్కానగర్ డివిజన్, న్యూ రాంనగర్ కాలనీలో, ఇమాన్యుల్ రాజ్, నీలిమ నూతన మందిర ప్రతిష్ట మరియు 38వ వార్షికోత్సవ కార్యక్రమానికి ముఖ్య ముఖ్యతిథులుగా బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ ఎమ్మేల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ పాల్గొన్నారు.ఈ నేపథ్యంలో పాస్టర్ ఇమాన్యుల్ రాజ్ మరియు ఇతర పాస్టర్లు, రాష్ట్రంలో కేసీఆర్, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి భారీ విజయం సాధించాలని ప్రార్ధన చేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఎవరు ఎన్ని చెప్పినా రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు యధావిధిగా కొనసాగుతాయన్నారు.

క్రైస్తవ సోదరులకి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీఠం వేసిందని, చిల్కానగర్ డివిజన్ క్రైస్తవ సోదరులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, ఎటువంటి సహాయ సహకారాలకైనా తనని సంప్రదించొచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ లు జీకే బాబు, జేమ్స్ రాజు, పీటర్ పాల్, రాజరత్నం, పరంజ్యోతి మరియు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గొల్లూరి అంజన్న, వీబీ నరసింహ, పల్లె నర్సింగ్ రావు, ఏదుల కొండల్ రెడ్డి, పిట్టల నరేష్, మాస శేఖర్, %వీఎ% అఫ్సర్, తదితరులు పాల్గొన్నారు.

# ఉప్పల్ నియోజకవర్గం లో బిఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయం

## : కొండ్రంపల్లి గిరిబాబు మహారాజ్




**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి కి ఉప్పల్ నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతో, జనం నీరాజనం పడుతూ, మంగళ హారతులతో, జేజేలు పలుకుతూ, స్వాగతం పలుకుతున్న ఉప్పల్ నియోజకవర్గ ప్రజలు, ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేయాలని బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ మేనిఫెస్టో లో ప్రకటించిన పథకాలను వివరిస్తున్న ప్రచారం కొనసాగిస్తున్న బండారి లక్ష్మారెడ్డి కి నియోజకవర్గంలో వస్తున్న ఆదరభిమానాలను తట్టుకోలేక కొంతమంది నాయకులు కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ, గాయి, గాయి, చేస్తున్నారే తప్ప, బిఆర్ఎస్ పార్టీని బిఎల్ఆర్ నీ ఎంత విమర్శించిన, బూటకపు మాటలు, వీడియోలు, వైరల్, చేసిన లక్ష్మారెడ్డి విజయాన్ని ఆపలేరని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొండ్రంపల్లి గిరిబాబు అన్నారు. ఉప్పల్ చౌరస్తాలో మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రోడ్ షోలో ట్రాఫిక్ సమస్య వల్ల కేటీఆర్ ప్రచార రథంపై ఉండిపోవాల్సి వచ్చిందని సమయాభావం వల్ల ఎల్బీనగర్ లో రోడ్ షో కార్యక్రమానికి వెళ్లవలసిన సందర్భంగా 10 గంటల తర్వాత ఎన్నికల ప్రచారం నిర్వహించచదు, కాబట్టి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు బన్నాల గీతా ప్రవీణ్, శాంతి సాయి జన్ శేఖర్, ప్రచార రథం పై ఉండిపోవాల్సి వచ్చిందని, సమయం లేనందువల్ల కేటీఆర్ ప్రచార రథం పై కాకుండా నియోజకవర్గ నాయకులు ఏర్పాటు చేసిన సభాస్థలి నుంచి మాట్లాడారని ఉప్పల్లో సాయంత్రం వేళలో ట్రాఫిక్ ఎలా ఉంటుందో ప్రతి ఒక్కరికి తెలుసునని ప్రతి దాన్ని భూతద్దంలో పెట్టి చూసే కొంత మంది నాయకులకు బుద్ధి ఎప్పుడూ వంకర గానే ఉంటుందని, అలాంటి బుద్ధి వంకర ఉన్న నాయకులు గాయి, గాయి, చేసి ఎంత మాట్లాడినా ఏమి చేసినా నియోజకవర్గ ప్రజలు నమ్మరని, బండారి లక్ష్మారెడ్డి కి వస్తున్న ఆదరణ చూసి వంకర బుద్ధున్న నాయకులు తట్టుకోలేకపోతున్నారని, ఈ సందర్భంగా గిరిబాబు అన్నారు.

## బండారి లక్ష్మారెడ్డికి మద్దతిచ్చిన స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్ప్రెన్యూయర్స్ అసోసియేషన్






**కాప్రా (ప్రశ్న న్యూస్)** ఏ.ఎస్.రావు నగర్ డివిజన్ కుషాయిగూడ లోని స్వశక్తి ఇండస్ట్రియల్ ఎంటర్ప్రెన్యూయర్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి, అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివ్వాలర్పించారు. ఈ నేపథ్యంలో అసోసియేషన్ వారు మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో ఉప్పల్ నియోజకవర్గం చాలా అభివృద్ధి చెందిందని, కేటీఆర్ నాయకత్వంలో ఇండస్ట్రియల్ ఎంటర్ప్రెన్యూయర్స్ కి మంచి సహకారం ఉందని, రాబోయే ఎలక్షన్స్ లో బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి రావాలని కోరుకుంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డి ని అత్యధిక మెజారిటీతో గెలిపిస్తామంటూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. అనంతరం 200మంది సభ్యులతో కూడిన తమ అసోసియేషన్ కోసం ఒక కార్యాలయం కావాలంటు, దానికి అనువైన కొంత స్థలం కేటాయించి భవన నిర్మాణం చేపట్టాల్సిందిగా కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియ పూర్తయిన వెంటనే తప్పకుండా భవన నిర్మాణానికి కృషి చేస్తానని, అందుకు అసోసియేషన్ సభ్యులందరూ తనకు ఓటు వెయ్యడం పాటు, తమ కాలనీ వాసులందరితో కూడా కారు గుర్తుకు ఓటేపించి ఉప్పల్ నియోజకవర్గంలో తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం ఎన్నికల ఇంచార్జీ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు కొత్త రామారావు, గొల్లూరీ అంజయ్య, పి.పావని రెడ్డి, అసోసియేషన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, జనరల్ సెక్రటరీ, ట్రేసేరర్ తో పాటు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాల కోసం బిఅర్ఎస్ పార్టీని గెలిపిస్తామంటున్న సీనియర్ సిటిజన్స్



**ఉప్పల్ (ప్రశ్న న్యూస్)** ఉప్పల్ డివిజన్ లోని సూర్యనగర్ కమ్యూనిటీ హాల్లో గోల్డెన్ బోర్డ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు తమ కాలనీలోని పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందన్నారు.

ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# డబుల్ తో మైలేజ్ వచ్చేనా.?

# కమలం వికసించే నా.?

**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపి టిఆర్ఎస్ పార్టీల మధ్య ఆడియోలు వీడియోలు చెక్కర్లు కొడుతున్నాయి. (మాటల తూటాలు పేలుతున్నాయి). తండ్రిని కోల్పోయిన అభ్యర్థికి నామినేటెడ్ పదవి ఇవ్వాల్సింది పోయి, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీలోకి దింపి ఓటమిని ఒప్పుకున్నారని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లికార్జున్ ఎద్దేవ చేశారు. ప్రగతి భవన్ లోకి ప్రాణాలతో వెళ్లిన ఎమ్మెల్యే సాయన్న, నేరుగా ఆసుపత్రిలో చేరడానికి గల కారణాలు ఏంటో అధికార ప్రభుత్వంలో ఉన్న నేతలు వివరించాలని డిమాండ్ చేశారు. ప్రగతిభవన్ ఆయన ప్రాణం తీసిందా ? లేక, స్థానిక అధికార పార్టీ నేతల బ్లాక్ మెయిల్ తో ప్రజలకు దూరమయ్యారా ? వివరణ ఇవ్వాల్సిన బాధ్యత స్థానిక నేతలదే అని స్పష్టం చేశారు. డబల్ బెడ్ రూమ్ లో పలువురికి అన్యాయం జరిగిందని బాధితులు తమతో ఆవేదన వెల్లబోసుకోవడంతో, అందుకు సంబంధించి వీడియోలను బహిర్గతం చేయాల్సి వచ్చిందని, రాబోయే రోజుల్లో మరిన్ని వీడియోలను, సాక్ష్యాధారాలను బయట పెడతామని బిజెపి నాయకులు తెలిపారు. అధికార పార్టీకి సంబంధించి ఓ కీలక నేత ఈ కథను దగ్గరుండి నడిపాడని ఆరోపించారు, కీలక సూత్రధారి పాత్రధారి ఆయనే కాగా ఆయన ప్రమేయంతో ఈ తతంగం అంతా కొనసాగింది. అధికార పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలోకి దిగిన మహిళా నేత డబల్ బెడ్ రూమ్ లో ముడుపులు తీసుకుందని ఆరోపణలు వెల్లువెత్తుతుండగా, ఎమ్మెల్యేగా గెలిస్తే ఎంత రేటు పలుకుతొందని బీజేపీ నేత బీఎన్ శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. దురదృష్టవసత్తు లాస్య ఎమ్మెల్యేగాగెలిస్తే, భవిష్యత్తులో బాధితుల సంఖ్య చాంతాడంత పెరిగి తిరిగిరాని లోకాలకు పయనం కావలసిన దుర్భర పరిస్థితి ఎదురవుతుందని భవిష్యత్తును వివరించారు. ఇప్పటికైనా బోర్డు పరిధిలో ఉన్న ప్రజలు వాస్తవాలు తెలుసుకొని ఎమ్మెల్యేగా ఎవరికి పట్టం కట్టాలో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సందర్భంగా తండ్రి పేరు చెప్పుకొని ఓట్ల అడుక్కుంటూ నెపోటిజం చేస్తున్నారని ఎద్దేవా చేశారు.

### చర్చకు రావాలని సవాల్:



డబల్ బెడ్ రూమ్ ఇష్యూ పైన చర్చించేందుకు స్థానిక మారేడుపల్లి కి వస్తే ప్రజల మధ్య చర్చించుకుందామని సవాల్ విసిరారు. అసలు నిజాలు వెలుగు చూస్తాయని ప్రజలు ఎవరిని గెలిపిస్తారో అక్కడే తేలిపోతుందని జోస్యం చెప్పారు. అలాగే ఒకవేళ డబల్ బెడ్ రూమ్లను అడ్డం పెట్టుకొని అమాయక ప్రజలనుంచి కోట్ల రూపాయలు దండుకున్న కోటీశ్వరుడు ఎవరో అక్కడే తేలిపోతుందని బీ ఎన్ అన్నారు.

# కంటోన్మెంట్ బిజెపికి భారీ షాక్.

## బిఆర్ఎస్ లో చేరిన సీనియర్ నాయకుడు శంకర్.



**కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్)** కంటోన్మెంట్ నియోజకవర్గంలో బిజెపికి భారీ షాక్ తగిలింది. బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కేబి శంకర్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. గత కొద్ది రోజులుగా పార్టీకి దూరంగా ఉంటున్న ఆయన ఈ నిర్ణయం తీసుకోవడంతో పార్టీకి ఎనలేని నష్టం వాటిల్లని ఉందని ఆయన ఈ సందర్భంగా వివరించారు. మొదటినుండి కంటోన్మెంట్లో బిజెపి పార్టీని బలోపేతం చేసి ప్రజలకు తీసుకువెళ్లిన ఆయనకు సరైన న్యాయం జరగడం లేదు, గుర్తింపు లేకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన వివరించారు. కంటోన్మెంటులో బిజెపిలో స్వార్థ రాజకీయాలు నడుస్తున్నాయని, దళిత నాయకులకు కనీస గౌరవం లేదని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దివంగత ఎమ్మెల్యే సాయన్న వంటి మరొక నేత కంటోన్మెంట్ కు దొరకదని ఆయన సేవలను కొనియాడారు. శంకర్రావుతో పాటు పలువురు నాయకులు బీజేపీని పార్టీని వీడి స్వచ్ఛందంగా టిఆర్ఎస్ లో చేరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు నాయకులు శంకరరావు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అశ్వత్ నారాయణ కళ్యాణం, నాగప్రతిష్ఠి పూజలో పాల్గొన్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం



**ఉరవకొండ (ప్రశ్న న్యూస్) నవంబర్ 21** న ఉరవకొండ నియోజకవర్గము విడపనకల్లు మండలంలోని పాల్తూరు గ్రామంలో పాటిల్ సుజాతమ్మ వ్యవసాయ క్షేత్రం నందు జరిగిన అశ్వత్ నారాయణ కళ్యాణం మరియు నాగప్రతిష్ఠి పూజ కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం హాజరయ్యారు. గ్రామంలో ఈ పూజకు హాజరు కావడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆలూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుమ్మనూరు నారాయణ, పూజరులు, స్వాములు, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శాస్త్రోక్తంగా నవగ్రహ హోమం

**తిరుపతి :** తిరుపతిలోని శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో మంగళవారం నవగ్రహ హోమం శాస్త్రోక్తంగా జరిగింది. కార్తీక మాసాన్ని పురస్కరించుకుని ఆలయంలో నెల రోజుల పాటు హోమ మహోత్సవాలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం నవగ్రహహోమం, పూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాశాంతి అభిషేకం, నవగ్రహ కలశాభిషేకం నిర్వహించారు. సాయంత్రం శ్రీ కామాక్షి అమ్మవారి కలశస్థాపన, విశేష దీపారాధన చేపట్టారు. హోమ మహోత్సవాల్లో భాగంగా నవంబరు 22 నుండి 30వ తేదీ వరకు శ్రీ కామాక్షి అమ్మవారి హోమం(చండీ యాగం) జరుగనుంది.

# బహిరంగ దుమాపానం చట్టరిత్య నేరం

**గుడివాడ** కృష్ణాజిల్లా ఎస్పి జాషువా ఆదేశాల మేరకు గుడివాడ డిఎస్పీ శ్రీకాంత్ పర్యవేక్షణలో టూ–టౌన్ సి.ఐ తులసిధర్ మాట్లాడుతూ గుడివాడ 2–టౌన్ పరిధిలో బహింరంగంగా దుమాపానం చేసిన వారి పై జరిమానా విధించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు ప్రకారం ఓపెన్ స్మోకింగ్ చేసిన వారిపై ( సిగ్గరట్ అండ్ అథార్ టొబాకో ప్రొడక్ట్స్ ఆక్ట్––2003 అూఖం) బస్–స్టాండ్, ప్రభుత్వకార్యాలయాలు, పాఠశాలలు, కాలేజిస్, టీ స్టాల్స్, సినిమా థియేటర్స్, వద్ద ఇలాంటి జనాభా ఎక్కువాగా సంచరించే ప్రదేశాలలో దుమాపానం చేసిన వారికి 200 రూపాయిలు పైగా జరిమానా విధించడం జరుగుతుందని, ఇలా చేయడం వల్ల పక్కవారు కూడా అనారోగ్యా పాలు అయే అవకాశం ఎక్కువగా ఉంటుందని ఆయన మీడియా ముఖంగా తెలిపారు.

## ప్రచారంలో చాప కింద నీరులా

# దూసుకెళ్తున్న 'వజ్రం'

## ప్రజల ఆధార అభిమానాలు పొందుతున్న సోమారపు





**రామగుండం ( ప్రశ్న న్యూస్ )** పెద్దపల్లి జిల్లాలోని రామగుండం నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే, స్వతంత్ర ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ప్రచార పర్వంలో దూసుకెళ్తున్నారు. ఈ మేరకు 40, 49 డివిజన్ పరిధి మార్కండేయకాలనీ, అశోక్ నగర్ లో ప్రచారం సాగించారు. అత్యంత ప్రతష్టాత్మకంగా జరుగుతున్న ఎన్నికల్లో రామగుండం ప్రజలు తనను మరోసారి గెలిపించాలని సోమారపు కోరారు. ఈ క్రమంలోనే స్థానిక ప్రజలతో మాట్లాడి, వారి సమస్యలు తీర్చుతానని హామీ ఇచ్చారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, అలాగే 24 గంటల మంచినీటి సౌకర్యం, మెరుగైన పారిశుధ్యం, కల్పిస్తానన్నారు. గతంలో తాను చేసిన అభినవృద్ధిని చూసి అభివృద్ధి ఓటేయాలని కోరారు.

### రౌడీయుజం, భూకబ్జాలకు గుడ్ బై చెప్పండి : సోమారపు

రౌడీయిజం, భూకబ్జాలు, అవినీతిని అంతమొందించాలంటే తిరిగి తనను మళ్లీ ఎమ్మెల్యేగా గెలిపించాలన్నారు. వచ్చే ఐదు సంవత్సరాలు సుపరిపాలన అందిస్తానని చెప్పారు. ఈ నేపథ్యంలోనే వజ్రం గుర్తుపై ఓటేయాలన్నారు. కార్యక్రమంలో సోమారపు లావణ్య అరుణ్ కుమార్, మాజీ మేయర్ రాజమణి, కుసుమ, మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ, వడ్లూరి రవి, కోదాటి ప్రవీణ్, రవి నాయక్, బాషబోయిన వాసుతో పాటు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం లో సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయం క్యూకాంప్లెక్స్ ను పరిశీలించిన ఈఓ పెద్ది రాజు



**శ్రీశైలం (ప్రశ్న న్యూస్)** కార్తీకమాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం దేవస్థానం వివిధ ఏర్పాట్లు చేయబడాయి. ఇందులో భాగంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీరెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఈఓ డి. పెద్దిరాజు సంబంధిత అధికారులతో కలిసి క్యూ కాంప్లెక్స్ ను క్యూలైన్లను మరియు సిద్ధిరామప్ప వాణిజ్య సముదాయాన్ని పరిశీలించారు. అలాగే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కార్యనిర్వహణాధికారి ఆశించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీరెడ్డివారి చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. ముఖ్యంగా పరిశుభ్రత పై ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. క్యూకాంప్లెక్స్ నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ కనపరచాలన్నారు. లోని అన్ని శౌచాలయాలలో శుభ్రతఅనంతరం సిద్ధిరామప్ప కాంప్లెక్స్ను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ సిద్ధిరామప్పకాంప్లెక్స్ నందు పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే వాణిజ్య సముదాయము నందు చెత్తచెదారాలు వేయకుండా చూడాలన్నారు. అలాగే శ్రీశైలక్షేత్రాన్ని స్వచ్ఛ శ్రీశైలంగా ఉంచేందుకు స్థానికులు దుకాణదారులు, యాత్రికులతో సహకరించాలన్నారు. ఈ కార్యక్రమములో ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు వి. రామకృష్ణ, డిప్యూటీ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీరు (ఐసి) చంద్రశేఖరశాస్త్రి సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. ఫణిధర ప్రసాద్, అసిస్టెంట్ ఇంజనీర్లు తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయంలోనే

# హైదరాబాద్ అభివృది

**హైదరాబాద్** సీఎం కేసీఆర్, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో నగరం అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాలేరు వెంకటేష్ అన్నారు. గోల్నాక డివిజన్లోని తులసి రామ్ నగర్ లంక, లక్ష్మీ నగర్ తదితర ప్రాంతాలలో కాలేరు వెంకటేష్ తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కెసిఆర్ ప్రకటించిన మేనిఫెస్టోను అందజేస్తూ కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు తనకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. పూలు చల్లి, హారతులు పట్టి స్వాగతిస్తున్నారని, కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని తెలిపారు.

# గజ్వేల్ కేసీఆర్ గెలుపు కష్టమేనా.?

- వార్ వన్ సైడ్ అనే రోజులు పోయాయా
- గజ్వేల్ భారీగా నమోదైన నామినేషన్లు
- ఎన్నికలకు ముందే కేసీఆర్ కు షాక్ పోటీలో 44 మంది అభ్యర్థులు
- బీఆర్ఎస్ కు సంకటంగా మారిన భారీ నామినేషన్ లు
- కేసీఆర్ ఓటమే లక్ష్యంగా అభ్యర్థుల కదలికలు

**హైదరాబాద్(ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంక 10 రోజుల సమయం కూడా లేదు. ఈ నేపద్యంలో ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నాయి. అభ్యర్థులంతా తమ నియోజక వర్గాల్లోనే తిరుగుతు తమకే ఓటు వేయాలంటు ఓటర్లను ప్రసన్న చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇక తెలంగాణలో ప్రస్తుతం ఎక్కడ చూసినను ఎన్నికల హడావుడే నెలకొన్నది. ముఖ్యంగా అధికార బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య పోటీ నెలకొన్నది. బీజేపీ పార్టీ అంతగా యాక్టివ్ గా కనిపించకున్నా కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు మాత్రం క్షేత్ర స్థాయిలో దూసుకుపోతుండగా ప్రధాన పార్టీలు మాత్రం మదే గెలుపు అంటు ఎవరికి వాళ్లే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా కొన్ని సర్వే సంస్థలు బీఆర్ఎస్ వైపు, మరికొన్ని సంస్థలు కాంగ్రెస్ వైపు ఉండగా, కొన్ని నియోజక వర్గాలు మాత్రం ప్రతినిత్యం వార్తల్లో నిలుస్తు ప్రజల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. అందులో గజ్వేల్ నియోజక వర్గం ఒకటి. గజ్వేల్ అనగానే మనకు గుర్తొచ్చేది గులాబీ అధినేత, సీఎం కేసీఆర్. ఆయన సొంత నియోజక వర్గం కాగా, ఆయన సొంత గ్రామం చింతమడక కూడా ఇదే నియోజకవర్గంలో ఉంది. గజ్వేల్ లో కేసీఆర్ ఇప్పటి వరకు చాలాసార్లు పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచి తన సత్తా చాటారు. గజ్వేల్ లో పోటీ అంటే వార్ వన్ సైడ్ అనే అనుకోవాల్సి ఉండగా అక్కడ కేసీఆర్ ను కాదని ఎవ్వరు పోటీ చేసినను గెలుపు కాదు కదా కనీసం డిపాజిట్లు కూడా దక్కవు. అయితే ఈసారి ఎన్నికల్లో గజ్వేల్ నియోజక వర్గంలో కారు పార్టీ అధినేత కేసీఆర్ కు ఎన్నికలకు ముందే షాక్ తగిలిందని చెప్పుకోవచ్చు. ఎందుకంటే ఈసారి గజ్వేల్ నుంచి 44 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. సిద్దిపేట జిల్లాలోని సిద్దిపేట, గజ్వేల్, దుబ్బాక, హుస్నాబాద్ ఈ నాలుగు నియోజక వర్గాల్లో 95 మంది అభ్యర్థులు నిలిచారు. ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారం సెగలు కక్కుతుంది.

**రికార్డు స్థాయిలో నామినేషన్లు..**



ఇక సిద్దిపేట్ జిల్లాలో రికార్డు స్థాయిలో నామినేషన్లు నమోదు చేయడం, అందులోను కేవలం గజ్వేల్ నుంచే 44 మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో అది కేసీఆర్ కు కొంత మైనస్ అనే చెప్పుకోవాలి. బీజేపీ నుంచి ఈటల రాజేందర్, కాంగ్రెస్ నుంచి తూముకుంట నర్సారెడ్డి పోటీ పడుతున్నారు. దీంతో వీరి మధ్యే ప్రధాన పోటీ జరగనుంది. కానీ గజ్వేల్ లో సీఎం కేసీఆర్ ను ఓడించేందుకే, కావాలనే ఎక్కువ మంది అభ్యర్థులు పోటీలోకి దిగినట్టు తెలుస్తోంది. మరి కనీసం ఈసారైనా గజ్వేల్ లో సీఎం కేసీఆర్ ను ఓడించే సత్తా ఎవరికుందో మరి కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.

# స్వరం మార్చిన కేసీఆర్.?

- తెలంగాణాలో ముక్కోణపు పోటీ
- కేసీఆర్ కు కత్తిమీద సాములా మారిన ఎన్నికలు
- చావో రేవో తప్పదంటున్న విశ్లేషకులు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా పది రోజులే గడువు ఉంది. దీంతో అన్ని పార్టీల అభ్యర్థులు ప్రచారంతో హెూరెత్తిస్తున్నారు. ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు సర్వశక్తులు ఒడ్డుతున్నారు. 2014, 2018లో గెలిచిన బీఆర్ఎస్ ఈసారి కూడా గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని చూస్తోంది. అయితే ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతను తమలు అనుకూలంగా మార్చుకుని గులాబీ పార్టీని గద్దె దించాలని బీజేపీ, కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య తెలంగాణలో హెూరాహెూరీ పోరు జరుగుతోంది. సర్వేలు బీఆర్ఎస్‌కు కాస్త అనుకూలంగా ఉన్నా జనం నాడి మాత్రం మార్పు కోరుకుంటోందని తెలుస్తోంది. చాలా మంది కాంగ్రెస్‌వైపు చూస్తున్నట్లు విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరోవైపు బీజేపీ బీసీ సీఎం నినాదం, ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మేనిఫెస్టోలో చేర్చడం, పంటల మద్దతు ధర రూ.1000 పెంపు, మహిళలకు 10 లక్షల ఉద్యోగాలు అంటి అంశాలు ఆలోచింపజేస్తున్నాయి. బీఆర్ఎస్ ఓట్లను బీజేపీ చీల్చడం ఖాయంగా కనిపిస్తోంది.

**- గెలవకుంటే ఖతమే**

ముక్కోణపు పోటీ నెలకొన్న ప్రస్తుత తరుణంలో కేసీఆర్‌కు ఈసారి గెలవడం కత్తిమీద సాములా మారింది. మరోవైపు ఈ ఎన్నికలు గులాబీ పార్టీకి చావో రేవోగా మారాయని విశ్లేషకులు అంటున్నారు. అధికార పార్టీకి ఈ పరిస్థితి ఏంటా అంటే జాతీయ పార్టీలు అధికారంలోకి వస్తే బీఆర్ఎస్‌ను కమ్మేయడం ఖాయమంటున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి బీఆర్ఎస్ ఓడితే పార్టీ చీలిపోవడమే కాకుండా.. 2024 లోక్‌సభ ఎన్నికల్లో పరాభవంతోపాటు జాతీపార్టీగా జెప్పుకునే అవకాశం కూడా లేకుండా పోతుంది.

**- ఓడితో ఇదీ పరిస్థితి**

దేశంలో ప్రాంతీయ పార్టీలు క్రమంగా కనుమరుగవుతున్నాయి. ఒక్క జేడీఎస్, ఎస్పీ, వైసీపీ, బీఆర్ఎస్, డీఎంకే మాత్రమే కాస్త నిలదొక్కుకున్నాయి. జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీలు జాతీయ పార్టీలను చిదిమేస్తున్నాయి. ఇందుకు అనేక రాష్ట్రాలో ప్రాంతీయ పార్టీల ప్రభుత్వాలు కూలిపోవడమే ఇందుకు నిదర్శనం. మొన్నటికి మొన్న కర్ణాటకలో జేడీఎస్ పరిస్థితి అలాగే తయారైంది. అసెంబ్లీ ఎన్నికల వేళ అధికారంలోకి వస్తామని, కనీసం కీలక పాత్ర పోషిస్తామని భావించిన కుమారస్వామి ఎన్నికల తర్వాత జాతీయ పార్టీ బీజేపీ పంచన చేరాల్సిన పరిస్థితి వచ్చింది. బీహార్‌లో ఆర్జేడీ పరిస్థితి కూడా అలాగే ఉంది. మొన్నటి వరకు బీజేపీతో, ప్రస్తుతం కాంగ్రెస్‌తో అంటకాగుతోంది. మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సీపీ కూడా అంతే. శివసేన చీలిక వర్గంవ బీజేపీ వైపు ఉంటే పాత శివసేన ఎన్‌సీపీ కాంగ్రెస్‌వైపు ఉన్నాయి. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో తెలంగాణలో ఈసారి బీఆర్ఎస్ ఓడితే ఆ పార్టీ కూడా జాతీయ పార్టీల పంచన చేరాల్సిన పరిస్థితి వస్తుంది. దీంతో 2029లో వచ్చే ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ మధ్య జరుగుతాయి. అపుపడు బీఆర్ఎస్ జాతీయ పార్టీలు ఇచ్చే సీట్ల కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి వస్తుంది.

**- స్వరం మార్చిన గులాబీ బాస్**

ఓడితే తన భవిష్యత్ ఏంటో గులాబీ బాస్‌కు స్పష్టంగా ఆయన కళ్ల ముందు కనిపిస్తోంది. పార్టీ ఏమైపోతుందో ఆయనకు బాగా తెలుసు. ఈ నేపథ్యంలో ప్రజా ఆశీర్వాద సభల్లో ఇన్నాళ్లూ కాంగ్రెస్, బీజేపీలను ధూషిస్తూ వచ్చిన గులాబీ బాస్ ఇప్పుడు స్వరం మార్చారు. తిట్లతో ఒరిగేది ఏమీ ఉండదని అర్థం చేసుకున్నారు. చేసిన పని చెప్పుకుంటూ ఓట్లు అడగడమే మేలని డిసైడ్ అయ్యారు. ఈ క్రమంలోనే ఇప్పుడు జాతీయ అంశాలను వదిలేసి రాష్ట్రంలో చేసింది చెప్పుకుంటూ ప్రచారం చేస్తున్నారు. ఈ క్రమంలోనే ఆటోల ఫిట్‌నెస్ రద్దు చేస్తామని, రైతుల రుణమాఫీ చేస్తామని కొత్త రాగం అందుకున్నారు. మొత్తంగా బీఆర్ఎస్ బలహీన పడుతున్న నేపథ్యంలో గులాబీ బాస్‌లో గుబులు మొదలైందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి కేసీఆర్ హ్యాట్రిక్ కొడతారా లేదా అన్నది డిసెంబర్ 3న తేలనుంది.

## అభివృద్ధి, సంక్షేమ పథకాల రథసారథి కేసీఆర్

- విశ్వసనీయతకు మారుపేరు బీఆర్ఎస్ పార్టీ
- రెండుసార్లు ఆశీర్వదించారు అభివృద్ధి చేశా..
- మూడోసారి పట్టం కట్టండి
- సైదాపూర్ మండలంలో బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్ ఎన్నికల ప్రచారం



**హుస్నాబాద్ :** అభివృద్ధి సంక్షేమ పథకాల రథసారథి సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం దినదినాభివృద్ధి చెందుతుందని ఈ అభివృద్ధిని ఇలాగే కొనసాగాలంటే మళ్ళీ బీఆర్ఎస్ అధికారంలోకి రావాలని.. ఢిల్లీ నాయకుల చేతిలోకి తెలంగాణ వెళితే రాష్ట్రం మళ్ళీ చీకటిమయం అవుతుందని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీష్ కుమార్ అన్నారు.సోమవారం సైదాపూర్ మండలంలో ఎమ్మెల్యే సతీష్ కుమార్, హుస్నాబాద్ బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి తో కలిసి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉమ్మడి రాష్ట్రంలో 2014 కంటే ముందు పరిస్థితులు ఏ విధంగా ఉండే, గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లలో రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందిందో ప్రజలందరూ గమనించాలని సూచించారు. ఎలక్షన్ల అప్పుడే కనబడే ప్రతిపక్ష పార్టీల నాయకుల మాటలు నమ్మవద్దని, మీ వాడిని, మీలో ఒకడిని, అడిగిన ప్రతి పని చేస్తూ నియోజకవర్గాన్ని సాగునీరు, త్రాగునీరు, విద్య, వైద్య, మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేశానని.. ముమ్మందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నానని తెలిపారు. ప్రతిపక్ష పార్టీల నాయకులకు అధికారం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధిపై లేదని నియోజకవర్గ ప్రజలు తెలివైన వారు, ఉద్యమకారులు, విజ్ఞానవంతులు, మంచి, చెడు తెలిసినవారు అభివృద్ధిని చూసి మరొకసారి బీఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తెచ్చుకోవాలని హుస్నాబాద్ ఎమ్మెల్యేగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని సతీష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ఆరు గ్యారంటీలపై కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

**కమాన్ పూర్** కమాన్ పూర్ మండలం సిద్ది పల్లె శాల పల్లెలో బుర్రకాయలపల్లె లో కాంగ్రెస్ నాయకులు మంగళవారం ముమ్మర ప్రచారం చేశారు.కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం గా పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెటీలు పార్టీ మేనిఫేస్టో ను సిద్ది పల్లె గ్రామ పార్టీ నాయకులు ఇంటింటా తిరుగుతూ ప్రజలకు వివరిస్తూన్నారు. ప్రజలకు తెలంగాణ కాంగ్రెస్ ఆరు గ్యారెంటీ పథకాల గురించి మండల కాంగ్రెస్ నాయకులు తిరుగుతూ ప్రజలకు వివరిస్తున్నారు. తెలంగాణ బడుగు, బలహీన వర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని సిద్ది పల్లె బుర్రకాయలపల్లె శాల పల్లె లో ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ సభలో ప్రకటించిన పథకాల గ్యారెంటీ కార్డులను పంపిణీ చేస్తూన్నారు. రాష్ట్రంలోని పేద ప్రజలకు అందగా కాంగ్రెస్ పార్టీ ఉంటుందని, ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందని రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో గ్యారెంటీ కార్డులో చెప్పిన ప్రకారంగా హామీలు అన్ని అమలు చేయడం జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు స్పష్టం చేశారు. మహాలక్ష్మి పథకం క్రిందప్రతి మహిళకు ప్రతి నెల రూపాయలు 2500, లు 500 కి గ్యాస్ సిలిండర్ ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. కల్పిస్తామని రైతు భరోసా పథకం కింద ప్రతి 15000, 12000 లు కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు వరి పంటకు రూపాయల 500 బోనస్. గృహ జ్యోతి పథకం ప్రతి ఇంటికి అవసరాలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇంటి పథకం క్రింద ఇంటి స్థలం, గృహ నిర్మాణానికి 5 లక్షలు అందించనున్నారు. యువ వికాస పథకం కింద ప్రతి విద్యార్థికి ఐదు లక్షల విద్యా భరోసా కార్డు,చేయూత పింఛన్వారా ఆసరా పెన్షన్ 4,000/- రూపాయలకు పెంపు కల్పించనుందని వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వ మే నని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్ది పల్లె కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, నాయకులు బిల్లా వెంకటేష్ కూచన రవి కొలిపాక వెంకన్న వడ్లాల శ్రీకాంత్ చిప్ప అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికార పార్టీలో ఇముడ లేకనే బయటికి వచ్చాం...

**కమాన్ పూర్** అధికార పార్టీలో ఇముడా లేకనే బి ఆర్ ఎస్ పార్టీ నుండి బయటకి రావడం జరిగిందని ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ జెడ్పిటిసి ఉద్యమకారుడు రామగిరి మండల కల్వచర్ల ప్రస్తుత సర్పంచ్ గంట పద్మ భర్త గంట వెంకటరమణారెడ్డి ఆవేదన వ్యక్తం చేసి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. తనతోపాటు కల్వచర్ల సర్పంచ్ గంట పద్మ కాంగ్రెస్ పార్టీలో చేరారని పేర్కొన్నారు. తాను తెలంగాణ ఉద్యమ సమయంలో ఎన్నో ఆటుపోట్లకు గురవడం జరిగిందని అన్నారు. పోలీసులు ఎన్నోమార్లు దాడి చేయడం జరిగిందని వారి దెబ్బలు కూడా తినడం జరిగిందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో కమాన్ పూర్ మండల అధ్యక్షునిగా చేశానని ఎన్నో మార్లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పనిచేయడంతో కేసులు నమోదు అయ్యాయని. పేర్కొన్నారు. తనకు ఎంపీపీ పదవి వస్తే ఎదిగిపోతానని భయంతో తనను కమాన్ పూర్ ఎంపీపీగా కాకుండా చేసిన ఘనత అధికార పార్టీ నాయకులదేనని ఆరోపించారు. అలాగే కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి జనరల్ మహిళలకు కేటాయించిన సమయంలో తనకు కాకుండా వేరే వారికి ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. ప్రస్తుత బిజెపిలో ఉన్న సునీల్ రెడ్డితో తాము ఎన్నో తెలంగాణ ఉద్యమాల్లో పాల్గొనడం జరిగిందని అప్పుడు ఉద్యమ నాయకుడు సునీల్ రెడ్డి కాకుండా ఎమ్మెల్యే టికెట్ పుట్ట మధుకు ఇవ్వడం సరైనది కాదని అన్నారు. నాకు ఎంపీపీ పదివేస్తే ఎదిగిపోతానని నెపంతో తనను అనగదొక్కడానికే యత్నాలు చేశారని అన్నారు. దీంతో 2018 ఎన్నికల్లో అప్పట్లో కాంగ్రెస్ పార్టీలో చేరి శ్రీధర్ బాబు విజయంలో కీలకపాత్ర వహించడం జరిగిందని అన్నారు. మళ్లీ బి ఆర్ ఎస్ అధిష్టానం నాయకులు తనకు సముచిత స్థానం కల్పిస్తామని వారి పిలుపుమేరకు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరానని కానీ తనకు ఎటువంటి న్యాయం జరగలేదని దీంతో మనస్థాపానికి గురై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని శ్రీధర్ బాబు గెలుపునకు నా వంతుగా సాయి శక్తుల కృషి చేస్తానని అన్నారు.

## కాంగ్రెస్ విజయ భేరీ కి తరలి వెళిన రాంపూర్ కాంగ్రెస్ నాయకులు..



**నాగర్ కర్నూల్** అచ్చంపేట నియోజక వర్గంలో జరిగే కాంగ్రెస్ విజయ భేరీ భహిరంగ సభ కు రాంపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు 200 మంది భారీ ఎత్తున తరలి వెళ్లారు. ఈసందర్భగా కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ మాట్లడుతూ రాబోయేది కాంగ్రెస్ అని రేవంత్ రెడ్డి ముఖ్య మంత్రి అవుతారని, గెలిచిన వెంటనే 6 గ్యారెంటీ లు అమలు చేస్తారని అన్నారు. తెరాస ప్రభుత్వం వారి అనుచరుల కు మాత్రమే బీ సీ బందు, దక్కినయని అన్నారు. కాంగ్రెస్ గ్యారంటీ లు మహాలక్ష్మి మహిళలకు ప్రతి నెల 2500, సిలిండర్ 500 కే, అర్ టీ సి బస్ లో ఉచిత ప్రయాణం, రైతు భరోసా ఏకరానికి 15 వేలు,వవసాయ కూలీలకు 12 వేలు, వరి పంట కు బోనస్ 500, గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్స్ ఉచిత విద్యుత్, ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు ఇంటి స్థలం మరియూ 5 లక్షలు, యు వ వికాసం విద్యార్థులకు 5 లక్షల విద్య భరోసా కార్డు , ప్రతి మండలం లో తెలంగాణా ఇంటర్ నేషనల్ స్కూల్, కుటుంబ పెద్ద లకు అవ్వ తాత లకు నెలవారి పెన్షన్ 4 వేలు, రాజీవ్ ఆరగ్యశ్రీ శ్రీ భీమా 10 లక్షలు. అమలు చేస్తారని ఆయన అన్నారు. అందుకు అచ్చంపేట ఎమ్మెల్యే అభ్యర్థి మాజీ ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ హస్థం గుర్తు కు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని కోరారు. సభకు తరలి వెళ్లిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్ప సర్పంచ్ మేడారం శ్రీకాంత్, నరేష్ మర్క కురుమయ, భాస్కర్ చారి, బాలస్వామి, యాదగిరి, వెంకటయ్య. పెద్ద చంద్రయ్య, చెన్నయ్,హన్మంతు, రాకేశ్, జంగయ, వెంకటమ్మ, కవిత, మసమ్మా, సుజాత,నిరంజన్, మహేష్, కోడెల మల్లయ్య, రములు, రామచంద్ర, కసీం, వసంత, భారతమ్మ, కోడెల వెంకయ్య. తదితరులు తరలి వెళ్లారు.

## జైపూర్‌లో కాంగ్రెస్ మ్యానిఫెస్టో

**జైపూర్ :** రాజస్థాన్‌లో అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం ఆసన్నమైంది. 200 నియోజకవర్గాలున్న రాజస్థాన్‌లో నవంబర్ 25న పోలింగ్ జరగనుండగా.. అధికార కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోను మంగళవారం ఉదయం విడుదల చేసింది. జైపుర్‌లోని రాష్ట్ర పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాజస్థాన్ పార్టీ ఇన్‌ఛార్జ్ సుఖ్‌జీందర్ సింగ్ రంధావా, సీఎం అశోక్ గహ్లోత్, రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు గోవింద్ సింగ్ దోతస్రా, మేనిఫెస్టో కమిటీ చైర్మన్ సీపీ జోషి, మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తదితరులు మేనిఫెస్టోను విడుదల చేశారు.ఓటర్లను ఆకర్షించేందుకు కాంగ్రెస్ పార్టీ కీలక హామీలను మేనిఫెస్టో ద్వారా ప్రకటించింది . వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తే.. రాష్ట్రంలో కుల గణన చేపడుతామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. పంచాయతీ స్థాయిలో నియామకాల కోసం కొత్త వ్యవస్థను తీసుకొస్తామని వాగ్దానం చేసింది. రైతులకు రూ. 2లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని తెలిపింది. ఇక స్వామినాథన్ కమిషన్ ప్రకారం.. రైతులకు కనీస మద్దతు ధర ఇస్తామని ప్రకటించింది.ఉజ్వల లబ్ధిదారులకు రూ. 500కే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్న కాంగ్రెస్.. మహిళలకు ఏడాదికి రూ. 10వేల నగదు ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించింది. ప్రభుత్వ కాలేజీలో చేరే విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, ట్యాబ్లెట్లు.. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పింఛను విధానంపై చట్టం.. చిరంజీవి మెడికల్ ఇన్సూరెన్స్ పథకం రూ. 25 లక్షల నుంచి రూ. 50 లక్షలకు పెంపు.. ప్రకృతి విపత్తులో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలకు రూ. 15 లక్షల వరకు బీమా పథకం లాంటి హామీలను కాంగ్రెస్ ఇచ్చింది. రాజస్థాన్‌లో నవంబర్ 25న అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. 23 వరకు ప్రచారానికి గడువు ఉంది. ఈ ఎన్నికల్లో విజయం కోసం ప్రధాహ్నంగా కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడుతున్నాయి.

## కాంగ్రెస్‌కు ఓటు వేసి ఆగం కావద్దు

**హైదరాబాద్ :** హుస్నాబాద్‌ను మూడు ముక్కలు చేశామంటున్నారు.. కానీ, హుస్నాబాద్ మూడు దిక్కుల అభివృద్ధి చెందుతోందని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు అన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సతీష్ కుమార్‌కు మద్దతుగా హరీష్ రావు ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా మంగళవారం హుస్నాబాద్ నియోజకవర్గం కొహెడ జరిగిన బీఆర్ఎస్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ మేరకు హరీష్ రావు మాట్లాడుతూ.. వంద అబద్ధాలు అడైనా కాంగ్రెస్ అధికారంలోని రావాలని చూస్తోందని, గతి, సుతి లేని కాంగ్రెస్ నున్నమితే అగం అవుతామన్నారు. కర్ణాటకలో కాంగ్రెసొల్లు 5 గ్యారంటీలు అన్నారు, ఇప్పుడు అక్కడ ప్రజలు అగ్గైయిపోయినం అంటున్నారు..

మనం అగం కావద్దు అని పేర్కొన్నారు.కరోనా వచ్చినప్పుడు ప్రజలతో ఉందని బీఆర్ఎస్ అని గుర్తు చేశారు. అప్పుడు కాంగ్రెస్ వాళ్లు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. కాంగ్రెస్‌ను నమ్మితే.. కైలాసం ఆటలో పెద్ద పాము మింగినట్టే అన్నారు. ఆరు గ్యారెంటీలు ఏమో కానీ, ఆరు నెలలకు ఒక్కరూ సీఎం అవుతారన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టో కంటే బీఆర్ఎస్ మేనిఫెస్టో వందరెట్లు నయం అన్నారు. 3 గంటల కరెంటు ఇస్తే 3 ఎకరాలు పరుతుందని రేవంత్ రెడ్డి అంటున్నాడు.. ఆయనకు హార్స్ పవర్ అంటే అర్థం తెలువదు కానీ పీసీసీ అధ్యక్ష పదవి మీద కూర్చున్నాడు అని ఎద్దేవ చేశారు. కాంగ్రెస్ కంటే విరామం లేకుండ కరెంట్ ఇచ్చిన కేసీఆర్ రికాం లేకుండ గెలిపించాలని హరీష్ రావు పిలుపునిచ్చారు. ఎమ్మెల్యేగా సతీష్‌ను మంచి మేజార్టీలో గెలిపించాలన్నారు.

## ఓటు హక్కుపై అవగాహన

**శ్రీకాకుళం** ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తూ శ్రీకాకుళం జిల్లాలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీని జిల్లా సంయుక్త కలెక్టర్ ఎమ్.నవీన్ ప్రారంభించారు.ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని ఓటర్లందరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రజల్లోకి ఎన్నికల కమిషన్ సందేశం, ఓటరు ప్రాముఖ్యతపై విస్తృత ప్రచారం చేయాలని అధికారులకు సూచించారు.

## మైనర్ బాలికపై చిత్రహింసలు

**అనంతపురం** ఇంట్లో పనిచేసే మైనర్ బాలికపై ఇంటి యజమానులు వేధింపులకు పాల్పడిన ఘటన ఆంధ్రప్రదేశ్ లోని అనంతపురంలో చోటుచేసుకుంది.వసంత లక్ష్మి అనే మహిళ ఇంట్లో పనిమనిషిగా పనిచేస్తున్న ఒక మైనర్ బాలికను ఇంటి యజమానులు వేధించడంతో పాటు తీవ్రంగా గాయపరిచారు. గమనించిన బాలిక తల్లిదండ్రులు ఆసుపత్రిలో చేర్చారు.దీంతో వైద్యులు బాలికకు చికిత్సను అందిస్తున్నారు.?చిత్రహింసలకు గురి చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మహిళలు డిమాండ్ చేస్తున్నారు.

## పింగళి వెంకయ్యకు భారతరత్న ఇవ్వాలి

హైదరాబాద్ : జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య స్ఫూర్తితో నిస్వార్థంగా దేశానికి సేవ చేయవలసిన అవసరం ప్రస్తుత కాలమాన పరిస్థితుల్లో ఉందని పింగళి వెంకయ్య ట్రస్ట్ వ్యవస్థా పక అధ్యక్షురాలు జగదంబ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగావిద్యానగర్ లో పింగళి వెంకయ్య ట్రస్ట్ భవన్ లో ట్రస్ట్ చైర్మన్ జగదంబ ని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కే బి శ్రీధర్ మర్యాదపూర్వకంగా కలిశారు

ఈ సందర్భంగా పింగళి వెంకయ్య చిత్రపటానికి భారత తొలి మహిళా ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.మన భారత స్వాతంత్ర్య చరిత్రలో ముఖ్య ఘట్టాలను ఈ తరానికి చెప్పవలసిన ఆవశ్యకత ఉందని ట్రస్ట్ చైర్మన్ శ్రీమతి జగదాంబ చెప్పారు. మనలో దేశ భక్తి స్ఫూర్తి ని నింపే పతాకం రూపు దిద్దుకున్న ఏప్రిల్ ఒకటవ తేదీన జెండా పండుగను జరపాలనిఆమె విజ్ఞప్తి చేశారు. జాతీయ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య జన్మదినం ఆగస్టు 2 ను జాతీయ సెలవు దినంగా ప్రకటించాలన్న చిరకాల కోరిక కుడా ఇంతవరకు నెరవేరకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు శ్రీ కె బి శ్రీధర్, సిద్దేంద్ర ఆర్ట్స్ అకాడమి వ్యవస్థా పక అధ్యక్షులు డాక్టర్ దేవసేన ఈ కార్యక్రమంలో పాల్గొని జగదంబ ను సన్మానించారు. భారతీయ జాతియ ప తా క ఆవిర్భావ దినాన్ని సెలవుగా ప్రకటించాలని, పింగళి వెంకయ్య వారసత్వాన్ని నలభై ఏళ్లుగా కొనసాగిస్తున్న జగదాంబ కు పద్మశ్రీ ఇవ్వాలి అని అలాగే జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య కి భారతరత్న ఇవ్వాలని కె. బి శ్రీధర్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు ప్రముఖ సీనియర్ పాత్రి కేయులు శ్రీ ఎస్. వి సూర్య ప్రకాశరావు స్వాగతపన్యాసం పరిచయ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమంలో ఐపిసి క్యాంప్ ఆఫీస్ ఇన్చార్జ్ నందికొండలరావు ట్రస్ట్ సభ్యులు శ్యామలరావు తదితరులు పాల్గొన్నారు.

## దామచర్లపై మండిపడ్డ బాలినేని

**ఒంగోలు** ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. దీంతో ప్రకాశం జిల్లా రాజకీయాలు హీటెక్కాయి.టీడీపీ నేత దామచర్ల జనార్దన్.. ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గుప్తాను అడ్డుపెట్టుకొని ఇష్టం వచ్చినట్టు తిట్టించారని ఫైర్ అయ్యారు. వాళ్లే దౌర్జన్యం చేసి.. తమపై నెపం నెడుతున్నారని ఆరోపించారు.ఎదుర్కోనే ధైర్యం లేకే కావాలనే విమర్శలు చేస్తున్నారని అన్నారు.

# జమిలితో అందరికి ప్రయోజనమే

సంచలనం రేపుతున్నాయి. ప్రస్తుతం జమిలి ఎన్నికలకు కేంద్రం చేస్తున్న ప్రయత్నాలు కచ్చితంగా బీజేపీయే రాజకీయంగా ప్రయోజనం చేకూరుస్తాయని విపక్షాలు ఇప్పటికే గగ్గోలు పెడుతున్న నేపథ్యంలో కోవింద్ వ్యాఖ్యలు సంచలనంగా మారాయి. ఉత్తరప్రదేశ్‌లోని రాయ్‌బరేలీలో విలేకరులతో మాట్లాడిన కోవింద్.. అన్ని జాతీయ పార్టీలతో మాట్లాడి జమిలి ఎన్నికలపై వారి సూచనలను కోరినట్లు చెప్పారు. ప్రతి రాజకీయ పార్టీ ఏదో ఒక సమయంలో దానికి మద్దతు ఇస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రతి రాజకీయ పార్టీ కూడా ఎప్పుడో ఒకప్పుడు వీటికి మద్దతిచ్చిందని, దేశానికి మేలు జరిగేలా నిర్మాణాత్మకంగా సహకరించాలని అన్ని పార్టీలను అభ్యర్థిస్తున్నట్లు కోవింద్ వెల్లడించారు. ఇది దేశ ప్రయోజనాలకు సంబంధించిన అంశం అని తెలిపారు.

# మత్స్యకార కుటుంబాలకు నిధులు విడుదల

చేశారు. పైప్ లైన్ కారణంగా ఉపాధి కోల్పోయిన మత్స్యకారులకు నెలకు రూ.11,500 చొప్పున 6 నెలలకు రూ.69,000 అందనుంది.

### ఇప్పటికే 3 విడతల పంపిణీ

ఓఎన్జీసీ పైపులైన్ నిర్మాణం వల్ల, జరుగుతున్న తవ్వకాల వల్ల ఉభయ గోదావరి జిల్లాల్లో, అంబేద్కర్ కోనసీమ జిల్లాల్లో 16,408 మంది మత్స్యకారుల కుటుంబాలకు, కాకినాడ జిల్లాలో మరో 7,050 మంది, మొత్తంగా 23,458 మంది మత్స్యకారుల కుటుంబాలకు కలిగిన నష్టాన్ని భర్తీ చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. మత్స్యకారులకు పరిహారం విషయంలో ఓఎన్జీసీతో మాట్లాడి 3 దశలో రూ.323 కోట్ల పరిహారం ఇప్పటికే ఇప్పించినట్లు చెప్పారు. ఈ ఏడాది జనవరి నుంచి జూన్ వరకు రూ.161 కోట్ల నాలుగో విడత నిధులను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. మొత్తంగా రూ.485 కోట్ల పరిహారం అందించినట్లు వివరించారు. ఈ సందర్భంగా ఓఎన్జీసీ అధికారులకు ప్రభుత్వం తరపున సీఎం కృతజ్ఞతలు తెలిపారు.

### చంద్రబాబుపై విమర్శలు

నిధుల విడుదల సందర్భంగా చంద్రబాబుపై సీఎం జగన్ విమర్శలు చేశారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకార కుటుంబాలకు తోడుగా ఉండాలన్న ఆలోచన కనీసం చేయలేదని అన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక, ప్రత్యేక దృష్టి సారించి కేంద్రంపై ఒత్తిడి తెచ్చి డబ్బులు ఇప్పించుకోగలిగినట్లు చెప్పారు. మత్స్యకారులకు మంచి చేయడంలో తాము ముందుంటామని, ఎప్పుడూ వారికి అండగా ఉంటామని స్పష్టం చేశారు.

### విశాఖ ఫిషింగ్ హార్బర్ ప్రమాదంపై

విశాఖ ఫిషింగ్ హార్బరులో సోమవారం ప్రమాదం జరిగిన వెంటనే స్పందించినట్లు సీఎం జగన్ తెలిపారు. బోట్లు దగ్ధమయ్యాయని తెలియగానే, బాధిత మత్స్యకారులకు సాయం అందేలా చర్యలు చేపట్టామన్నారు. దగ్ధమైన బోట్ల విలువ లెక్కగట్టి 80 శాతం ప్రభుత్వమే ఇచ్చేలా ఆదేశాలిచ్చినట్లు పేర్కొన్నారు. ఆ సాయం కూడా మంగళవారమే అందేలా మంత్రులు, అధికారులకు నిర్దేశించినట్లు చెప్పారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని స్పష్టం చేశారు. కాగా షెడ్యూల్ ప్రకారం, తిరుపతి జిల్లా వాకాడు మండలం రాయదరువు వద్ద ఫిష్ ల్యాండింగ్ సెంటర్‌కు, పులికాట్ సరస్సు ముఖద్వారం పునరుద్ధరణ పనులు సహా మరికొన్ని పనులను సీఎం జగన్ మంగళవారం ప్రారంభించాల్సి ఉండగా పర్యటన వాయిదా పడింది. ఈ కార్యక్రమాన్ని వీలును బట్టి ఈ నెలాఖరులోనో, వచ్చే నెలలోనో చేపడతామని ప్రకటించారు.

# ఏపీలో బీసీ నినాదం

మొత్తం పాతిక ఎంపీ సీట్లు ఉన్నాయి. ఇందులో పదమూడు ఎంపీ సీట్లను బీసీలకు ఇవ్వాలని కూడా డిమాండ్ వస్తోంది. బీసీలకు ఈ విధంగా అన్ని రాజకీయ పార్టీలు టికెట్లు ఇవ్వాల్సిందే అని అంటున్నారు. బీసీలను సమాదరించిన పార్టీలకే తమ మద్దతు ఉంటుందని కూడా బీసీ సంఘాల నేతలు చెబుతున్నారు. బీసీలకు చూసుకుంటే స్వాతంత్రం వచ్చిన తరువాత ఉభయ తెలుగు రాష్ట్రాలలో ముఖ్యమంత్రి పదవి అయితే దక్కలేదు. ఏడున్నర దశాబ్దాల రాజకీయ ప్రస్తానంలో వారు ఉప ముఖ్యమంత్రుల స్థాయి దాకా మాత్రమే ఎదిగారు, కానీ ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చోలేకపోయారు. అల్ప సంఖ్యాక జనాభాయే రాజ్యాధికారం చేస్తోందని దశాబ్దాలుగా వారే అందలం మీద ఉంటున్నారని బీసీలు అంటున్నారు. ఏపీలో చూసుకుంటే బీసీలలో డెబ్భై నుంచి ఎనభైకి పైగా కులాలు ఉన్నాయి. ఇందులో యాదవులు అధికంగా ఉన్నారని ఒక అంచనాగా ఉంది. అలాగే తూర్పు కాపులు ఉత్తరాంధ్రాలో బీసీలుగా ఉన్నారు. రాయలసీమలో బలిజలు కూడా బీసీలుగా వస్తారు. ఇక వెలమలు ఉత్తరాంధ్రాలో బీసీలుగా ఉన్నారు. మిగిలిన చోట ఓసీలుగా ఉన్నారు. తెలంగాణాలో చూస్తే వెలమలకు రాజ్యాధికారం దక్కింది. కానీ ఏపీలో మాత్రం ఆ అవకాశం ఇప్పటిదాకా రాలేదు. దాంతో బీసీలు అంతా ఏకమైతే తప్ప రాజ్యాధికారం దక్కదని భావిస్తున్నారు.ఇక ఉమ్మడి విశాఖలో తాజాగా సమావేశం అయిన జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వెంగళ రావు యాదవ్ బీసీలకు న్యాయం చేసే పార్టీలకే తమ మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. బీసీలకు రాజ్యాధికారం కోరుతూ డిసెంబర్ 7 నుంచి ఉత్తరాంధ్ర జిల్లాలలోని ఇచ్ఛాపురం నుంచి కర్నూలు దాకా బీసీల ఆత్మ గౌరవ రథ యాత్ర ప్రారంభిస్తామని కూడా ఆయన వెల్లడించారు. బీసీ దేశానికి ప్రధానిగా ఉన్నా ఏమీ మేలు జరగడంలేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్రంలో బీసీల కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని, దానికి లక్ష కోట్ల రూపాయల నిధులను కూడా కేటాయించాలని ఆయన డిమాడ్ చేశారు. బీసీలకు దేశవ్యాప్తంగా జరుగుతున్న అన్యాయాల మీద త్వరలోనే ఢిల్లీలో భారీ ఉద్యమం నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు. ఇదిలా ఉంటే బీసీలకు రాజ్యాధికారం దక్కకపోవడం వెనక వారిలో ఐక్యత కూడా ఉండాల్సిన అవసరాన్ని నొక్కి చెబుతోంది అని అంటున్నారు. బీసీలలో కొన్ని కులాలు ఒక పార్టీకి మరి కొన్ని కులాలు ఇంకో పార్టీకి మద్దతుగా ఉంటున్నాయి. దాంతో వారికి మంత్రి పదవుల దాకా ఏ మాత్రం ఢోకా లేకఓపోయినా ముఖ్యమంత్రి పదవి మాత్రం అందని పండుగా మారింది. అంగబలం అర్ధబలంతో బీసీలు ఐక్యంగా పోరాడితేనే రాజ్యాధికారం వస్తుంది అని అంటున్నారు. ఏపీలో కాపులు కూడా రాజ్యాధికారం కోసం పోరాడుతున్నారు. ఇపుడు బీసీలు కూడా అదే నినాదంతో ముందుకు వస్తున్నారు. మరి రాజకీయ పార్టీలు ఏమి చేస్తాయి అన్నది కూడా చూడాల్సి ఉంది.

# బోర్లకు మీటర్లు ఫిక్స్ చేయలేదు..

అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయని చెప్పారు. తెలంగాణలో ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడు (నవంబర్ 21) హైదరాబాద్ జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం వెంగల్ రావు నగర్ లోని ముగ్ధ బాంకెట్ హాల్ లో నిర్వహించిన మీట్ ది గ్రీట్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని నిర్మలా సీతారామన్ పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ "వేల కోట్ల పెట్టుబడి పెట్టి కట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ఇప్పుడు పనికి రాకుండా పోయింది.
కుటుంబ పార్టీ పాలనలోనూ నిధులు సద్వినియోగ పరుచుకోవడంలోనూ విఫలమైంది. నవంబర్ 30న జరగబోయే ఎలక్షన్స్ తెలంగాణకు చాలా ముఖ్యమైనవి. ఈ ఎన్నికల ప్రాముఖ్యతను ప్రజలకు తెలపాలి. బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు మరిచిపోయింది. దళితుడిని సీఎం చేస్తానన్న హామీ ఎటు పోయింది.? కోవిడ్ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ దెబ్బ తినకుండా భవిష్యత్ లో రాష్ట్రాలపై భారం పడకుండా నరేంద్ర మోదీ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంది. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడే పనులు చేయడం లేదు. కేంద్రం పెట్రోల్ ధరలు తగ్గించినా కేసీఆర్, పెట్రోల్ మీద వ్యాట్ తగ్గించకుండా, బీజేపీపై దురదజల్లే ప్రయత్నం చేశారు. పార్టీ పేరు నుంచి తెలంగాణ అనే పదాన్ని తీసేసి మళ్లీ ఇప్పుడు తెలంగాణ గురించి మాట్లాడుతున్నారు. కుటుంబ పాలనతో నిధులను సరిగ్గా వినియోగించలేని పార్టీ మనకు అవసరమా?" అని నిర్మలా సీతారామన్ ప్రశ్నించారు.

### మీటర్లు పెట్టనందుకే డబ్బులు ఇవ్వలేదు

తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టేందుకు నిరాకరించడం పట్ల నిర్మల సీతారామన్ స్పందించారు. ఆ విషయం నిజమేనని అన్నారు. అందుకే కేంద్రం నుంచి ఇవ్వాల్సిన సొమ్మును తెలంగాణకు ఇవ్వలేదని చెప్పారు. మిగతా రాష్ట్రాలు బోర్లకు మీటర్లు ఫిక్స్ చేసి తమకు కేంద్రం నుంచి రావాల్సిన డబ్బులను తీసుకున్నారని అన్నారు.

# ఆ మంత్రి గుడి మాన్యాలన్నీ మింగిండు

తెలంగాణలో వనపర్తికి ఒక ప్రాముఖ్యత ఉంది. 1952లో సురవరం ప్రతాప్ రెడ్డి వనపర్తి నియోజకవర్గం నుంచే ఎమ్మెల్యేగా ప్రాతినిథ్యం వహించారు. 1959లో ఆనాటి ప్రధాని నెహ్రూ ఈ ప్రాంతంలో పాలిటెక్నిక్ కాలేజి ప్రారంభించారు. నేను చదువుకుంది వనపర్తిలోనే.. నాకు ఈ ప్రాంతంతో ఎంతో అనుబంధం ఉంది. నాడు ఉద్యమ సమయంలో ఏముండే.. ఇప్పుడు వందలాది ఎకరాలు వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయి?

### మంత్రి నిరంజన్ రెడ్డిపై ఫైర్

కేసీఆర్, కేటీఆర్ వేల ఎకరాల్లో ఫామ్ హౌస్ లు కట్టుకుంటే వారి శిష్యుడు నిరంజన్ రెడ్డి వందల ఎకరాల్లో ఫామ్ హౌస్ కట్టుకుండు. అభివృద్ధిలో ముందుండాల్సిన వనపర్తికి నిరంజన్ రెడ్డి చెడ్డపేరు తెచ్చారు. వనపర్తి ఎమ్మెల్యే అంటే అత్యంత అవినీతిపరుడనే ముద్ర పడింది. నిరంజన్ రెడ్డి గుడి మాన్యాలనూ మింగిండు అని రాష్ట్రమంతా కోడై కూస్తోంది. ఇక అభివృద్ధి కోసం ఎవరి దగ్గరో చేతులు చాచడం కాదు. మన అభివృద్ధి మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది. వనపర్తికి పరిశ్రమలు రావాలంటే ఇక్కడ కాంగ్రెస్ గెలవాలి. పాలమూరు జిల్లాను రాష్ట్రానికే ఆదర్శంగా తీసుకునేలా మీరు నిర్ణయం తీసుకోవాలి. కాంగ్రెస్ ఏం చేసిందని కేసీఆర్ అంటుండు. చింతమడకకు రోడ్డు వేసింది సిద్దిపేటలో కేసీఆర్ చదువుకున్న డిగ్రీ కాలేజి కట్టింది కాంగ్రెస్. కాంగ్రెస్ తెలంగాణ ఇవ్వకుంటే కేసీఆర్ కుటుంబం నాంపల్లి దర్గా దగ్గర అడుక్కునేది.

### వారి కలలే నెరవేరాయి

తెలంగాణ వస్తే రైతులు, నిరుద్యోగుల ఆత్మహత్యలు ఉండవు అనుకున్నాం. తెలంగాణ వస్తే సింగరేణి, విద్యుత్ కార్మికులు తమ బతుకులు బాగుపడతాయని కలలు కన్నారు. దళితులు, గిరిజనులు ఆత్మగౌరవంతో బతకాలనుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా ప్రజల ఆకాంక్షలు నెరవేరలేదు. కేసీఆర్ కుటుంబం, పార్టీ నేతల కలలు మాత్రమే నెరవేరాయి. కేసీఆర్, కేటీఆర్, హరీష్, సంతోష్, కవిత కలలు నెరవేరాయి తప్ప ప్రజలకు ఒరిగిందేం లేదు. కేసీఆర్ అవినీతి వల్లే మేడిగడ్డ కుంగింది. కాళేశ్వరం పేరుతో కేసీఆర్ లక్షకోట్లు దోచుకుండు. పదేళ్లు కేసీఆర్ దండుపాళ్యం ముఠా రాష్ట్రాన్ని దోచుకుంది. పదేళ్లు కేసీఆర్ కు అవకాశం ఇచ్చారు. ఒక్క అవకాశం కాంగ్రెస్ కు ఇవ్వండి. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలను అమలు చేసి తీరుతుంది. పంచె కట్టుకుని నిరంజన్ రెడ్డి తనకు తాను వైఎస్ రాజశేఖర్ రెడ్డిని అనుకుంటుండు. లాల్చీ వేసుకున్న ప్రతీ వాడు లాల్ బహదూర్ శాస్త్రి కాదు పంచె కట్టిన ప్రతీవాడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి కాదు. 2018 నుంచి 2021 వరకు 83వేల మందికి రైతుబీమా ఇచ్చామని నిరంజన్ రెడ్డి ప్రకటించారు. మూడేళ్లలో 83వేల మంది రైతులను పొట్టన పెట్టుకున్న నరహంతక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం. తెలంగాణ వచ్చాక అధికారిక లెక్కల ప్రకారం 91వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దీనికి బాధ్యులు ఈ వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, కేసీఆర్ కాదా? రైతు ఆత్మహత్యలను ఆపేందుకే కాంగ్రెస్ రైతు భరోసా పథకం ప్రకటించింది" అని రేవంత్ రెడ్డి మాట్లాడారు.

# త్రిముఖ పోటీలో లబ్ది పొందేదెవరు.?

ఉంది.

### కాంగ్రెస్‌వైపే వ్యతిరేక ఓట్లు

ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే తెలంగాణలో బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు దాదాపుగా కాంగ్రెస్‌వైపు మళ్లే అవకాశం కనిపిస్తోంది. అయితే గత ఎన్నికల్లో మహా కూటమిగా కాంగ్రెస్, టీడీపీ, టీజేఎస్, వామపక్షాలు కలిసి రావడంతో నాడు తెలంగాణ ఓటర్లు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపారు. బీజేపీ ఓట్లు కూడా ఎక్కువగా బీఆర్ఎస్‌కు పోలయ్యాయి. కానీ ఇప్పుడు బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లు దాదాపుగా కాంగ్రెస్ వైపు పడతాయని అంచనా వేస్తున్నారు.

### గండి కొట్టేది బీజేపీనే

ఇక బీజేపీకి తెలంగాణలో ప్రత్యేకమైన ఓటు బ్యాంకు ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 7 శాతం ఓట్లు బీజేపీకి పోలయ్యాయి. ఇందుకు కారణం, కాంగ్రెస్ వ్యతిరేక ఓట్లతో పాటు బీజేపీ ఓట్లు కూడా బీఆర్ఎస్‌కే పోలయ్యాయి. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీ అనూహ్యంగా పుంజుకుంది. ఈ ఎన్నికల్లో ఏకంగా 27 శాతం ఓట్లతోపాటు 4 ఎంపీ స్థానాలు గెలిచింది. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి బీజేపీ ఓట్ల శాతం 37కు పెరిగింది. 48 కార్పొరేట్ స్థానాలు నెగ్గింది. దుబ్బాక, హుజూరాబాద్, నాగార్జునసాగర్, మునుగోడులో బీజేపీ ఓటు బ్యాంకు బాగా పెరిగింది. దీంతో వచ్చే ఎన్నికల్లో బీఅర్ఎస్ ఓట్లు చీల్చేది బీజేపీనే అన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

### త్రిముఖ పోరుతో బీజేపీకే లబ్ధి చేకూరేదెవరికి

ఇత తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితి చూస్తుంటే 30 నుంచి 40 స్థానాల్లో త్రిముఖ పోరు తప్పేలా లేదు. ఈ స్థానాల్లో బీఆర్ఎస్ ఓట్లను బీజేపీ చీలుస్తుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. కామారెడ్డిలో బీఆర్ఎస్ వ్యతిరేక ఓట్లను చీల్చడం ద్వారా కాంగ్రెస్ గెలిచే అవకాశం ఉందని అంటున్నారు. కేసీఆర్‌కు ఇక్కడ పరాభవం తప్పదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది ఇక ఉత్తర తెలంగాణలో 15 స్థానాలు, దక్షిణ తెలంగాణలో 10 నియోజక వర్గాలు, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో 5 నుంచి 10 స్థానాల్లో బీజేపీ ప్రభావం ఉంటుందని తెలుస్తోంది. ప్రభుత్వ వ్యతిరే ఓట్లు కాంగ్రెస్ వైపు మళ్లీ, బీఆర్ఎస్ ఓట్లను బీజేపీ చీలిస్తే తీవ్రంగా నష్ట పోతామని గులాబీ నేతలు లెక్కలు వేసుకుంటున్నారు. ఎవరి ఓట్లు ఎవరు చీల్చుతారో మరికొద్ది రోజుల్లో తేలనుంది.

# హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభం

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణ ఎన్నికల సందర్భంగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. 80 ఏళ్లు పైబడిన వృద్ధులు, దివ్యాంగులకు ఇంటి వద్దే ఓటు వేసే సదుపాయాన్ని ఎన్నికల సంఘం కల్పించింది. హైదరాబాద్ జిల్లా పరిధిలో 857 మందికి ఇంటి వద్దే ఓటు వేసే అవకాశాన్ని అధికారులు కల్పించారు. ఇప్పటివరకూ 966 మంది దరఖాస్తు చేసుకోగా, 857 మందికి జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం తెలిపారు. ఈ ప్రక్రియలో ఆర్వోలు 2 తేదీలను ఓటర్లకు చెప్పాల్సి ఉంటుంది. మొదటి తేదీని ఓటు వేయడం కుదరకపోతే రెండో తేదీలో ఓటు వేసే అవకాశం కల్పిస్తారు. అదే సమయంలో సంబంధిత అధికారులు, ఆయా ఓటర్లు, వారు ఓటు వేసే తేదీలను పోటీలోని అభ్యర్థులకు తెలియజేస్తారు. స్థానిక అధికారులు ఎన్నికల సామగ్రితో ఇంటి వద్దకే వెళ్లి వారితో ఓటు వేయిస్తారు. వృద్ధులు, దివ్యాంగులు ముందుగా ఫాం డి - 12 సమర్పిస్తే ఇంటి నుంచి ఓటేసేందుకు ఎన్నికల అధికారికి బీఎల్ఓ సిఫార్సు చేస్తారు.

### పక్రియ ఇలా

హోమ్ ఓటింగ్ కోసం అనుమతి పొందిన ఓటరు ఇంటికి అధికారులు వెళ్లి ఓ తాత్కాలిక గది ఏర్పాటు చేస్తారు. ఓటరు అందులోకి వెళ్లి బ్యాలెట్ పేపరుపై తనకు నచ్చిన అభ్యర్థికి ఓటు వెయ్యొచ్చు. అనంతరం బ్యాలెట్ పేపర్ ను చిన్నపాటి కవర్ (ఫాం - 13బీ)లో ఉంచి ఎన్నికల అధికారికి ఇవ్వాల్సి ఉంటుంది. అలాగే, ఓటు వేసినట్లు ధ్రువీకరణ పత్రంపై (ఫాం - 13ఏ) ఓటరు సంతకం చేయాలి. ఆ రెండు ఫాంలను పెద్ద కవరులో(ఫాం-13సీ) వేసి, ఓటరు ముందే సీల్ అధికారులు చేస్తారు. ఈ ప్రక్రియ మొత్తం పోలింగ్‌కు మూడు రోజుల ముందే అంటే నవంబర్ 27న పూర్తవ్వాలనే నిబంధన విధించారు. తెలంగాణలో 28,057 మంది ఇంటి నుంచే ఓటు వేసేందుకు ఎన్నికల అధికారులు అనుమతించారు. పోలింగ్ సిబ్బంది, ఎన్నికల పరిశీలకుల సమక్షంలో వృద్ధులు ఇంటి నుంచే ఓటు వేస్తున్నారు. పోలింగ్ సిబ్బంది ఆయా ఓటర్ల ఇంటింటికీ వెళ్లి సమాచారం ఇచ్చి అనంతరం ఓటు హక్కు వినియోగించుకుంటున్నారు. దీంతో పాటు ఎన్నికల విధులు నిర్వహించే 3.6 లక్షల మంది ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్లు ఇవ్వనున్నారు. గతంలో పోస్టల్ బ్యాలెట్ పత్రాలను తమతో పాటు ఇంటికి తీసుకెళ్లి ఓట్ల లెక్కింపు ప్రక్రియ రోజు ఉదయం 8 గంటల లోపు ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల అధికారులకు అప్పగించేవారు. ఈసారి అలా కాకుండా ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులు, సిబ్బంది, అధికారులు ఫెలిసిటేషన్ సెంటర్ లోనే పోస్టల్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు సదరు ఉద్యోగి ఫెసిలిటేషన్ సెంటర్ లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటేసి వెళ్లాలి. కాగా, రాష్ట్రంలో నవంబర్ 30న ఎన్నికలు జరగనుండగా, డిసెంబర్ 3న ఫలితాలు వెల్లడి కానున్నాయి.

# "హస్త"వాసిపై కేసీఆర్ లెక్క

అయితే కాంగ్రెస్ పార్టీలో 12 మంది సీఎం అభ్యర్థులే ఉన్నారని కేసీఆర్ ఎద్దేవా చేశారు.అయితే తెలంగాణలో గతం కంటే ఈసారి కాంగ్రెస్ పార్టీ పుంజుకుందని అటు సర్వేలతో పాటు ఇటు నేతలు కూడా చెప్తున్నారు. ఈ నేపథ్యంలో హస్తం పార్టీనే అధికారం చేపట్టనుందని ఆ పార్టీ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. అయితే గతంలో కాంగ్రెస్ 19 సీట్లు గెలుచుకోగా 12 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్‌లోకి వచ్చేశారు.

అయితే వాళ్లంతా కూడా ఈసారి గులాబీ పార్టీ తరపున బరిలోకి దిగారు. అయినా కూడా 20 సీట్లు వస్తాయని కేసీఆర్ చెప్తుండటం సర్వత్రా ఆసక్తికరంగా మారింది. సీఎం కేసీఆర్ మాటలను బట్టి కూడా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఎంతో కొంత పుంజుకుందన్నది తెలుస్తోంది. ఆయనే స్వయంగా 20 సీట్లు వస్తున్నాయని చెప్తుండగా క్షేత్రస్థాయిలో చూస్తుంటే మరో 20 సీట్లు కూడా వచ్చే అవకాశం లేకపోలేదన్నది సాధారణ జనాలు చర్చించుకుంటున్నారు. మరి చూడాలి కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నట్టు అధికారం చేపడతారా కేసీఆర్ చెప్పినట్టు 20 సీట్లకే పరిమితం అవుతారా సామాన్యుల అంచనా ప్రకారం 40 సీట్ల వరకు వస్తాయా అన్నది వేచి చూడాల్సిందే.

# ఢిల్లీకి ఏపీ సీఐడీ లీగల్ టీం

అమరావతి (ప్రశ్న న్యూస్) స్కిల్ డెవలప్ మెంట్ కేసులో టీడీపీ అధినేత చంద్రబాబుకు ఏపీ హైకోర్టు బెయిల్ ఇవ్వడాన్ని సవాలు చేస్తూ ఏపీ సీఐడీ సుప్రీంకోర్టుకు వెళ్లింది. సుప్రీం కోర్టులో సీఐడీ తరపు న్యాయవాదులు స్పెషల్ లీవ్ పిటిషన్ (ఎస్ఎల్‌పీ) దాఖలు చేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టులో చంద్రబాబు క్వాష్ పిటిషన్‌పై తీర్పు పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. చంద్రబాబు, ఆయన అనుచరుల ఖాతాలకు కాజేసిన నిధులను మళ్లించారనే ఆరోపణలకు సంబంధించి సీఐడీ ఎలాంటి ప్రాథమిక ఆధారాలు సమర్పించలేకపోయిందని హైకోర్టు చెప్పింది. మాజీ ముఖ్యమంత్రిపై తీవ్ర ఆరోపణలు చేస్తున్నప్పుడు తగిన ఆధారాలు సమర్పించాల్సి ఉంటుందని పేర్కొంది. అందుకే దీన్ని లోపంగా భావిస్తున్నామని వివరించింది. చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఇచ్చిన బెయిల్‌ను సవాలు చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. బెయిల్ ఇచ్చే విషయంలో నిర్ధేశించిన ప్రమాణాలకు విరుద్ధంగా హైకోర్టు వ్యవహరించిందని అభిప్రాయపడింది. హైకోర్టు తన పరిధి దాటినట్లు అనిపిస్తోందని ఏపీ ప్రభుత్వం పేర్కొంది. చంద్రబాబు నాయుడు లేవనెత్తని పలు అంశాల జోలికి హైకోర్టు వెళ్లిందని పిటిషన్ లో పేర్కొంది. వాటిని హైకోర్టు పరిగణనలోకి తీసుకుని ఉండకూడదని.. అందువల్ల హైకోర్టు తీర్పు లోపభూయిష్టం అని వివరించింది. కేసు దర్యాప్తు దశలో దర్యాప్తులో లోపాలను ప్రస్తావించిందని, బెయిల్ పిటిషన్ విచారణను అడ్డంపెట్టుకున్న తెలుగుదేశం పార్టీ వర్గాలు దర్యాప్తునకు అడ్డుగోడలా నిలిచాయని పిటిషన్ లో వివరించింది.

# కాంగ్రెస్ శ్రేణుల అందోళన

**ములుగు** ములుగు ఎన్నికల రిటర్నింగ్ కార్యాలయం ముందు కాంగ్రెస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. .ఎన్నికల బ్యాలెట్ పేపర్, ఈవియం మిషన్లలో అభ్యర్థి ఫోటో చిన్నగా రావడంతో పట్ల అభ్యంతరం వ్యక్తం చేసారు. ,కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క ఫోటోను గుర్తుపట్టకుండా ప్రింట్ చేశారని నిరసనకు దిగారు.ఎన్నికల బ్యాలెట్ పేపర్, ఈవియం మిషన్లలో అభ్యర్థి ఫోటో చిన్నగా రావడం పట్ల వారు అభ్యంతర వ్యక్తం చేసారు.నామినేషన్ టైంలో ఇచ్చిన ఫొటో సైజ్ తగ్గించి ఈవీఎం మిషన్ లో ముద్రించారని ఆరోపణ చేశారు.

# ఎన్నికల విధులకు ఆటంకం..

### - పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన అధికారులు...

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని వేణుగోపాల స్వామి గుడివద్ద జరిగిన కాంగ్రెస్ సభ రసాభాసగా మారింది. ఎలక్షన్ కమిషన్ సర్వైలెన్ వీడియో టీం కాంగ్రెస్ సభ ఎక్స్పండెచర్ ను కవర్ చేస్తున్న సమయంలో ఈసి వీడియో గ్రాఫర్ లపై దాడికి దిగారు కాంగ్రెస్ నాయకులు. వీడియో కెమెరాతో పాటు చీఫ్ లు, మొబైల్స్ ఫోన్ లు లాక్కోని దౌర్జన్యానికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై జీడిమెట్ల పోలీసులకు పిర్యాదు చేశారు. ఈసి సర్వైలెన్ టీం హెడ్ రమేష్, నాగరాజ్. ఈసీ టీం ఇచ్చిన పిర్యాదు మేరకు ఇద్దరు నిందితులను గుర్తించి అరెస్ట్ చేశారు. వారిపై ఐపిసీ 384,334,188 సెక్షన్ ల క్రింద కేసు నమోదు చేసి ఈసీ సర్వైలైన్ కెమెరాతో పాటు చిప్ లను తిరిగిచ్చినట్టు మీడియాకు తెలిపారు జీడిమెట్ల సిఐ పవన్ కుమార్..

# రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లిన విమానం

**న్యూ ఢిల్లీ :** అమెరికా నావికాదళానికి చెందిన ఓ భారీ విమానం రన్‌వేపై అదుపుతప్పి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఈ ఘటన హవాయిలోని మెరైన్ కోర్ బేస్‌లో చోటు చేసుకుంది. సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు వెంటనే అప్రమత్తమై సహాయం చేయడంతో విమానంలోని సిబ్బంది ప్రాణాలతో బయటపడ్డారు.సోమవారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో అమెరికా నౌకాదళానికి చెందిన పీ-8ఏ పొసెడాన్ విమానం రన్‌వేపై అదుపుతప్పి హవాయి సముద్రంలోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో సముద్రంలో బోటింగ్ చేస్తున్న వారు విమానాన్ని చూసి ఒక్కసారిగా షాక్ అయ్యారు. వెంటనే సహాయక చర్యలు చేపట్టారు. విమానంలోని సిబ్బందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. విజిబిలిటీ తక్కువగా ఉండటం కారణంగానే ఈ ఘటన చోటు చేసుకున్నట్లు స్థానిక మీడియా వెల్లడించింది.

# నువ్వు కోట్లాది భారతీయుల గుండెల్ని ముక్కలు చేశావు

### - ఆస్ట్రేలియా క్రికెటర్ వార్నర్‌కు భారత క్రికెట్ అభిమాని పోస్ట్

### - స్పందించిన వార్నర్.. భారత క్రికెట్ అభిమానులకు క్షమాపణలు

**న్యూ ఢిల్లీ :** ;సొంత గడ్డపై జరిగిన వన్డే వరల్డ్ కప్ లో భారత జట్టుఆఖరి మెట్టుపై బోల్తా పడడం కోట్లాది మంది గుండెల్ని పిండేసింది. అది కూడా 2003 ఫైనల్లో కప్పును లాగేసుకున్న ఆస్ట్రేలియా చేతిలో ఓటమిని అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. టీమిండియా ఓటమిని తట్టుకోలేని ఒక అభిమాని ఒకరు 'నువ్వు కోట్లాది గుండెల్ని ముక్కలు చేశావు' అని వార్నర్‌కు పోస్ట్ పెట్టాడు. ఆ పోస్ట్ చూసి భారతీయుల బాధను అర్థం చేసుకొన్న డేవిడ్ భాయ్.. వరల్డ్ కప్ గెలిచినందుకు క్షమాపణలు చెప్తున్నా అని స్పందించాడు. 'వరల్డ్ గెప్ గెలిచినందుకు క్షమాపణలు చెప్తున్నా. వరల్డ్ కప్ ఫైనల్ నిజంగా ఒక అద్భుతమైన మ్యాచ్. అహ్మదాబాద్ స్టేడియం వాతావరణం చాలా గొప్పగా ఉంది. భారత జట్టు చాలా తీవ్రంగా ప్రయత్నించింది. అందరికీ ధన్యవాదాలు' అని వార్నర్ తన ఎక్స్ ఖాతాలో రాసుకొచ్చాడు.వార్నర్ సారీ చెప్పడానికి ఓ కారణం ఉంది. అదేంటంటే..? ఆ పోస్ట్ చూసి భారతీయుల బాధను అర్థం చేసుకొన్న డేవిడ్ భాయ్.. వరల్డ్ కప్ గెలిచినందుకు క్షమాపణలు చెప్తున్నా అని స్పందించాడు. తద్వారా ఈ డాషింగ్ ఓపెనర్ ఇండియన్స్ పట్ల తనకున్న అభిమాన్ని మరోసారి చాటుకున్నాడు. ప్రపంచ కప్ ఫైనల్లో భారత్‌పై 6 వికెట్లతో గెలిచిన ఆస్ట్రేలియా ఆరోసారి విశ్వవిజేతగా అవతరించింది. ఈ ఏడాది జూన్ నెలలో ఇంగ్లండ్ గడ్డపై టెస్టు గదను తన్నుకుపోయిన కమిన్స్ సేన ఈసారి వరల్డ్ కప్‌ను ఎగరేసుకుపోవడం ఇండియన్ ఫ్యాన్స్‌కు మింగుడుపడడం లేదు.

# డబ్బు ణంచులతో జుణుఖ్ఖ్నో బెంగళూరు బ్రదర్స్‌కు బుద్ధి చెప్పండి

### - భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి

**భువనగిరి :** డబ్బు సంచులతో వస్తున్న బెంగళూరు బ్రదర్స్ కు ప్రజలు బుద్ధి చెప్పాలని భువనగిరి బిజెపి అభ్యర్థి గూడూరు నారాయణరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ రోజు భువనగిరి మండలం వడాయి గూడెం గ్రామంలో స్ట్రీట్ కార్నర్ మీటింగ్ లోఆయన పాల్గొన్నారు.

బిజెపి ఎన్నికల మేనిఫెస్టో మరియు తాను ఎమ్మెల్యే గా గెలిచిన తర్వాత భువనగిరి నియోజకవర్గంలో చేసే అభివృద్ధి గురించి ప్రజలకు వివరించి బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో బిజెపి నేతృత్వం నేతృత్వంలో డబ్బులు ఇంజన్ సర్కార్ ఏర్పడడం ఖాయమని అంచనాలకు మించి బిజెపికి అన్ని వర్గాల ఆదరణ లభిస్తుందని అన్నారు. ముఖ్యంగా రైతులు ఎస్సీలు బలహీన వర్గాలు కలిసి రావడం బీజేపీకి శుభ పరిణామం అని అన్నారు .ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శేఖర్ గౌడ్, వాడయిగూడ గ్రామ సీనియర్ బిజెపి నాయకుడు సురేష్ గౌడ్ మరియు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో బీఆర్ఎస్ ప్రచారం

**మేడ్చల్** కుత్బుల్లాపూర్ లోని అన్ని బస్తీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిమెంట్ రోడ్లు రోజు త్రాగునీరు కల్పించినటువంటి ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం అని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద అన్నారు. జరిగిన ఎన్నికల ప్రచారంలో బహదూర్ పల్లి లోని ఇందిరమ్మ కాలనీ సూరారం తదితర ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు... ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున బిఆర్ఎస్ అభిమానులు నాయకులు పాల్గొన్నారు ఈ ప్రచార కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత ప్రజలందరికీ ఏమి కావాలో ఆలోచన చేసి ఆసరా పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ ,దళిత బంధు, బీసీ బందు, కెసిఆర్ కిట్టు లాంటి అనేక సంక్షేమ కార్యక్రమాలే కాకుండా సిమెంట్ రోడ్లు ,వీధి దీపాలు, ప్రతి ఇంటికి నల్ల లాంటి సౌకర్యాలు కల్పించి అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నటువంటి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని మల్లొకసారి గెలిపించి ఆశీర్వదించాలని బిఆర్ఎస్ అభ్యర్థి కే పి వివేకానంద ప్రజలను అభ్యర్థించారు.

# ఆ వార్తలో ఎలాంటి వాస్తవం లేదు : మమ్ముటి



ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నాడు మలయాళ స్టార్ హీరో మమ్ముట్టి. ఈ స్టార్ హీరో నటిస్తున్న ప్రాజెక్టుల్లో ఒకటి . మలయాళ లాంగ్వేజ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జ్యోతిక ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఏవనీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ మూవీ నవంబర్ 23న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. ఈ నేపథ్యంలో మమ్ముట్టి అండ్ జ్యోతిక టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది. ప్రమోషన్స్‌లో భాగంగా మీడియాకు ఇంటర్వ్యూలు ఇస్తూ ఫుల్ బిజీగా ఉంది మమ్ముట్టి టీం. ఇంటర్వ్యూలో ఇంట్రెస్టింగ్ విషయం చెప్పాడు మమ్ముట్టి. లోకేశ్‌కనగరాజ్-రజినీకాంత్ సినిమా కోసం మీకు కాల్ వచ్చిందని విన్నాం.. ఇది నిజమేనా..? అని అడిగాడు యాంకర్. దీనిపై మమ్ముట్టి స్పందిస్తూ.. అవును నేను విన్నా. ఈ వార్తలో ఎలాంటి వాస్తవం లేదని క్లారిటీ ఇచ్చాడు. మమ్ముట్టి ఒఅజ (లోకేశ్ సినిమాటిక్ యూనివర్స్) లో కనిపిస్తారా..? అని ప్రశ్నించగా.. నాకు మలయాళం సినిమా సరిపోదా..? వాళ్లు (లోకేశ్‌కనగరాజ్-రజినీకాంత్ టీం) కాల్ చేయనీయండి.. అప్పుడు ఆలోచిద్దామంటూ చెప్పుకొచ్చాడు మమ్ముట్టి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మమ్ముట్టి ఈ ఏడాది పాన్ ఇండియా ప్రాజెక్ట్ ఏజెంట్ తో తెలుగు ప్రేక్షకులను పలుకరించాడు మమ్ముట్టి. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద ఊహించని ఫెయిల్యూర్ టాక్ తెచ్చుకుంది. మమ్ముట్టి ప్రస్తుతం హార్రర్ థ్రిల్లర్ జోనర్‌లో రాహుల్ శశీంద్రన్ డైరెక్షన్‌లో భ్రమయుగం చిత్రంలో నటిస్తున్నాడు. దీంతోపాటు గేమ్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న బజూక (ఃజీళినీనీఎజీ)లో కూడా నటిస్తున్నాడు. డీనో డెన్నిస్ కథనందిస్తూ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రం షూటింగ్ దశలో ఉంది. మరోవైపు మహి వీ రాఘవ్ డైరెక్షన్‌లో యాత్ర సీక్వెల్ యాత్ర 2లో కూడా నటిస్తుండగా.. షూటింగ్ కొనసాగుతోంది.

# మేము ఎంతో కష్టపడ్డాం



'అందరికీ నచ్చే సినిమా చేయడానికి మేమంతా ఎంతో కష్టపడ్డాం. ట్రైలర్ మాదిరిగానే సినిమా కూడా అందరినీ మెప్పిస్తుందని నా నమ్మకం' అన్నారు పంజా వైష్ణవ్ తేజ్. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం 'ఆదికేశవ'. శ్రీలీల కథానాయిక. శ్రీకాంత్ ఎన్.రెడ్డి దర్శకుడు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఎస్.నాగవంశీ, సాయిసౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రం థియేట్రికల్ ట్రైలర్‌ను సోమవారం హైదరాబాద్‌లో విడుదల చేశారు. ఈ సందర్భంగా వైష్ణవ్‌తేజ్ మాట్లాడారు. యాక్షన్, ఎమోషన్స్, కామెడీ అన్నీ ఉన్న సినిమా ఇదని, ఈ ఏడాది విడుదలైన వాల్తేరు వీరయ్య, వీరసింహారెడ్డి సినిమాల తర్వాత వస్తున్న పర్‌ఫెక్ట్ మాస్ సినిమా ఇదని, ఈ నెల 24న గ్రాండ్‌గా చిత్రాన్ని విడుదల చేస్తున్నామని నిర్మాత నాగవంశీ అన్నారు. రాధిక, జోజు జార్జ్, అపర్ణాదాస్, సుదర్శన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జీవి ప్రకాశ్‌కుమార్. కెమెరా: డడ్లీ, సమర్పణ: శ్రీకర స్టూడియోస్.

# గ్లామర్ డోస్ పెంచిన నేహా శర్మ



నెట్టింట ఎప్పటికప్పుడు గ్లామర్ డోస్ పెంచేస్తూ.. కుర్రకారుకు నిద్రపట్టకుండా చేసే భామలకు ఇండస్ట్రీలో కొదవేమీ లేదు. ఈ జాబితాలో ఫస్ట్ ప్లేస్‌లో ఉంటుంది బీహారీ బ్యూటీ నేహా శర్మ. రామ్ చరణ్ హీరోగా ఎంట్రీ ఇచ్చిన చిరుత సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది. ఎంట్రీతోనే తన అందాలతో సూపర్ క్రేజ్ సంపాదించుకున్న మంచి బ్రేక్ అందుకున్న ఈ భామ వరుణ్ సందేశ్ 'కుర్రాడు' సినిమాలో కనిపించింది. ఆ తర్వాత తెలుగు సినిమాలకు దూరమైపోయింది. అయితే తన ఫాలోవర్లు, టాలీవుడ్ మూవీ లవర్స్‌ను నిరాశపర్చకుండా సోషల్ మీడియా ద్వారా పలుకరిస్తూ ఎంటర్‌టైన్ చేస్తుంది.

ఈ భామ నేడు పుట్టినరోజు జరుపుకుంటోంది. ఈ సందర్భంగా అభిమానులు, ఫాలోవర్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. బర్త్ డే సందర్భంగా నేహా శర్మ బ్లూ బీచ్ వేర్‌లో తీసుకున్న సెల్ఫీ వీడియో ఒకటి ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఎప్పు డూ ఏదో ఒక హాట్ వీడియోతో నెటిజన్లను ఇంప్రెస్ చేస్తూనే ఉంటుంది నేహా శర్మ . నేహా శర్మ చల్ల టి వాతావరణంలో రెడ్ స్విమ్ షూట్‌లో హాట్ హాట్ లుక్‌లో మెస్మరైజ్ చేస్తూ.. చల్ల చల్లని ఐస్‌లోకి దిగి ఐస్ బకెట్ ఛాలెంజ్‌లో పాల్గొన్న విజువల్స్ ఇప్పటికే నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. నేహా శర్మ ఈ ఏడాది సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాగా కొత్త సినిమా అప్‌డేట్ రావాల్సి ఉంది.

# షారూక్‌ఖాన్ ఫ్యాన్స్‌కే పండుగే



బాలీవుడ్ స్టార్ హీరో షారుఖ్‌ఖాన్ కాంపౌండ్ నుంచి వస్తున్న తాజా చిత్రం డంకీ. రాజ్ కుమార్ హిరానీ దర్శకత్వం వహిస్తున్నాడు. ఢిల్లీ బ్యూటీ తాప్సీ పన్ను ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. ఇప్పటికే 1 ఫస్ట్ వీడియో, ఇంట్రెస్టింగ్ పోస్టర్లు ప్రతీ ఒక్కరి అటెన్షన్‌ను తమవైపునకు తిప్పుకుంటున్నాయి. తమ కోరికలు, కలలను తీర్చుకోవాలనుకునే ప్రయత్నం చేసే సామాన్య వ్యక్తుల స్నేహం, ప్రేమ, రిలేషన్‌షిప్ లాంటి అంశాల చుట్టూ సాగే కథ అంటూ ఇప్పటికే సినిమా ఎలా ఉండబోతుందో క్లారిటీ ఇచ్చాడు బాద్ షా. మేకర్స్ ఇక అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న డంకీ ఫస్ట్ సింగిల్‌ను లాంఛ్ చేసేందుకు రెడీ అవుతున్నారు. డంకీ నుంచి ఆబీనిఎతి ఆతీనీజూ 2 రూపంలో సాంగ్‌ను రేపు విడుదల చేయనున్నారు మేకర్స్. రొమాంటిక్ ట్రాక్‌తో ఫన్ మెలోడీగా ఈ పాట ఉండబోతుందట. రాజ్‌కుమార్ హిరానీ ఫిలిమ్స్, రెడ్ ఛిల్లీస్ ఎంటర్‌టైన్‌మెంట్స్, జియో స్టూడియో బ్యానర్లపై రాజ్‌కుమార్ హిరానీ, గౌరీఖాన్ సంయుక్తంగా డంకీ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. డంకీ డిసెంబర్ 22న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటరల్లో విడుదల కానుంది. ప్రభాస్ నటిస్తోన్న సలార్ కూడా ఇదే రోజు విడుదలవుతుండటంతో బాక్సాఫీస్ వద్ద క్రేజీ పోరు ఎలా ఉండబోతుందోనని ఆసక్తిగా వెయిట్ చేస్తున్నారు సినీ జనాలు. డంకీలో బొమన్ ఇరానీ, విక్కీ కౌశల్, విక్రమ్ కొచ్చర్, అనిల్ గ్రోవర్ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి అభిజాత్ జోషి, రాజ్‌కుమార్ హిరానీ, కనికా ధిల్లాన్ కథనందిస్తున్నారు.

# హ్యాపీ మూడ్‌లో నాని, మృణాల్

టాలీవుడ్ న్యాచురల్ స్టార్ నాని ప్రస్తుతం రెండు సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే. వీటిలో ఒకటి హాయ్ నాన్న . తండ్రీ కూతుళ్ల అనుబంధం నేపథ్యంలో నాని 30గా వస్తోన్న ఈ చిత్రానికి శౌర్యువ్ (డెబ్యూ డైరెక్టర్) దర్శకత్వం వహిస్తున్నాడు. బాలీవుడ్ బ్యూటీ మృణాళ్ ఠాకూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఈ చిత్రాన్ని డిసెంబర్ 7న తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదల చేస్తున్నారు. కాగా రిలీజ్ డేట్ దగ్గరపడుతున్న నేపథ్యంలో నాని టీం ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా ఉంది. తాజాగా హాయ్ నాన్న ట్రైలర్ అప్‌డేట్ అందించి మూవీ లవర్స్‌లో జోష్ నింపుతున్నారు మేకర్స్. ప్రేమ ప్రతిబింబం మ్యాజిక్ చూసేందుకు మిమ్మల్ని ఆహ్వానిస్తుంది. నవంబర్ 24న విరాజ్, యష్నా ప్రపంచాన్ని చూసేందుకు కిటికీ తెరుచుకుంటుంది.. అంటూ ట్రైలర్ లాంఛింగ్ అప్‌డేట్ అందించి అందరినీ ఫుల్ ఖుషీ చేస్తున్నారు. మృణాళ్ ఠాకూర్, నాని హ్యాపీ మూడ్‌లో చిల్ అవుట్ అవుతున్న ట్రైలర్ అప్‌డేట్ లుక్ ఇప్పుడు నెటిజన్లను ఫుల్ ఇంప్రెస్ చేస్తోంది. ఇప్పటికే హాయ్ నాన్న నుంచి విడుదల చేసిన టైటిల్ గ్లింప్స్, గ్లింప్స్ వీడియో, సాంగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతూ.. సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. హాయ్ నాన్న నుంచి లాంఛ్ చేసిన సమయమా సాంగ్ మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడుతూ.. మ్యూజిక్ లవర్స్‌ను ఫుల్ ఇంప్రెస్ చేస్తోంది. ఈ చిత్రానికి మలయాళం కంపోజర్, హృదయం ఫేం హేశమ్ అబ్దుల్ వహబ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ మూవీని వైరా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి, డాక్టర్ విజేందర్ రెడ్డి తీగల, మూర్తి కేవస్ తెరకెక్కిస్తున్నారు.



# త్రిషకు మెగాస్టార్ చిరంజీవి మద్దతు



కోలీవుడ్ స్టార్ హీరోయిన్ త్రిషపై తమిళ నటుడు మన్సూర్ ఆలీ ఖాన్ చేసిన అనుచిత వ్యాఖ్యలు చిత్ర పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశమవుతున్నాయి. ఆయన వ్యాఖ్యలపై సినీలోకం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ విషయంలో తమిళ, టాలీవుడ్ చిత్ర ప్రముఖులు త్రిషకు అండగా నిలుస్తున్నారు. ఇప్పటికే దర్శకుడు లోకేశ్ కనగరాజ్, నటి మాళవికా మోహనన్, గాయని చిన్మయి, టాలీవుడ్ హీరో నితిన్ సహా పలువురు స్టార్స్ త్రిషకు మద్దతు పలికారు. ఈ కాంట్రవర్సీపై తాజాగా టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవి స్పందించారు. మన్సూర్ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు చిరు ఓ ట్వీట్ చేశారు. 'త్రిష గురించి నటుడు మన్సూర్ అలీఖాన్ చేసిన కొన్ని అభ్యంతరకరమైన వ్యాఖ్యలు నా దృష్టికి వచ్చాయి. ఇలాంటి వ్యాఖ్యలు కేవలం ఒక ఆర్టిస్ట్‌కు మాత్రమే కాదు ఏ స్త్రీని అనడానికి అయినా అసహ్యంగా ఉన్నాయి. ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాలి. వక్రబుద్ధితో ఇలాంటివి మాట్లాడుతున్నారు. త్రిషకు మాత్రమే కాదు ఇలాంటి అనుభవం ఏ అమ్మాయికి వచ్చినా నేను అండగా, సపోర్ట్‌గా నిలబడతాను' అంటూ చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఈ చిరు ట్వీట్ వైరల్ అవుతోంది.

# తలసానిపై సిటీ ఓటర్ల గరం గరం

**- డబ్బుకు ఓట్లు వచ్చేనా.? - తీవ్ర వ్యతిరేకత ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ అభ్యర్థి తలసాని**

**- ఈసారి తలసానికి ఓటేయబోమటున్న సనత్'నగర్ ఓటర్లు - సికింద్రాబాద్ నుంచి సనత్'నగర్'కు వచ్చేసిన శ్రీనివాస్ యాదవ్**

**సనత్ నగర్ (ప్రశ్న న్యూస్)** గ్రేటర్ హైదరాబాద్ సిటీలో అధికార పార్టీ అభ్యర్థులకు ఎదురుగాలి వీస్తోంది. గులాబీ పార్టీ అభ్యర్థి, మంత్రి తలసానికి ఓటర్లు చెక్ పెట్టనున్నారు. దీంతో ఈసారి కాంగ్రెస్, బీజేపీలకు ఓట్లు బదిలీ అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే అధికార పార్టీ అభ్యర్థిగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు మంత్రి తలసాని తీవ్రంగా ప్రయత్నిస్తున్నారని సమాచారం. రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మంత్రి తలసానికి సమస్యలు తీర్చలేదని ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత ఉంది.



## తలసానికి ఓటమి భయం..

అందులోనూ ఈసారి కాంగ్రెస్ పార్టీ నుంచి అభ్యర్థిగా డాక్టర్.కోట నీలిమ, ప్రధానంగా ఒక మహిళ, అందులోనూ ఉన్నత విద్యవంతురాలిగా పోటీ చేస్తున్న కారణంగా ఆయనకు ఓటమి భయం పట్టుకుంది. విద్యావంతులు, నిరుద్యోగులు ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల వారు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపుతున్నారు. 10 ఏళ్ల బీఆర్ఎస్ పరిపాలన, మంత్రి తలసాని అవినీతి, భూకబ్జాలు, సివిల్ కేసులు, సెటిల్ మెంట్ కేసులు, కాంట్రాక్టులపైనే ఫోకస్ పెట్టినట్లు స్థానిక ప్రజలు, ఓటర్లు అంటున్నారు. నియోజకవర్గంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని ఈసారి ఎలాగైనా తలసానికి వ్యతిరేకంగా ప్రజలు తీర్పు ఇవ్వబోతున్నారు.

## ఈసారి తలసానికి ఓట్లు వేయబోం : ఓటర్లు

రెండు దఫాలుగా కేసీఆర్ ప్రభుత్వంలో, సనత్ నగర్'కు ప్రాతినిధ్యం వహించిన తలసాని, నియోజకవర్గంలో తీవ్ర వ్యతిరేకిత మూటగట్టుకున్నారు. దీంతో ఈసారి మంత్రికి ఓట్ల పడటం కష్టంగానే ఉంది. ఈ మేరకు ఓటర్లు సదరు మంత్రి పేరు చెబితేనే మండిపడుతున్నారు. తాము అధికార పార్టీకి ఈసారి ఓట్లు వేయబోమని అంటుండటం కొసమెరుపు.

# ఖైరతాబాద్ కాంగ్రెస్ కంచుకోటే







**ఖైరతాబాద్ (ప్రశ్న న్యూస్ )** గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీలో ఖైరతాబాద్ కీలకమైంది. ప్రధానమైన ప్రభుత్వ పరిపాలన కార్యాలయాలు ఇక్కడే ఏర్పడ్డాయి. ప్రఖ్యాత బడా గణేష్ కూడా కొలువుదీరేది ఇక్కడే. ఓవైపు సెక్రటేరియట్, మరోవైపు అమరవీరుల స్థూపం, పోలీస్ కమాండ్ కంట్రోల్ రూం లాంటి సంస్థలు నెలకొన్న ప్రాంతం ఖైరతాబాద్.
ఖైరతాబాద్ అంటే ఓవైపు పేదల బస్తీలు, మరోవైపు లగ్జరీ మనుషులు, ధనవంతులు ఉండే ప్రాంతం. ఈ రెండింటి సమ్మేళనమే ఈ నియోజకవర్గం స్వరూపం.

### దాదాపు 15 ఏళ్ల తర్వాత వారసురాలు పోటీ..

అలాంటి నియోజకవర్గం తరతరాలుగా కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉంటూ వచ్చింది. ఖైరతాబాద్ ప్రజల హీరో పీజేఆర్, మృతితో ఆ నియోజకవర్గం అనాథగా మారింది. దాదాపు 15 ఏళ్ల తర్వాత ఇప్పుడు ఆ పార్టీ నుంచి పి.జనార్దన్ రెడ్డి వారసురాలు పోటీ చేస్తున్నారు.
ఖైరతాబాద్ అంటే ఒకప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక ఓటర్లు గల నియోజకవర్గంగా పేరు పొందింది. 2009లో జరిగిన డీలిమిటేషన్‌తో భాగంగా నాలుగు నియోజకవర్గాలుగా ముక్కలైంది. జూబ్లీహిల్స్, కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్‌గా ఏర్పడ్డాయి.

### ఈసారి విజయం కాంగ్రెస్ పార్టీ వంతు..

ఎన్నికల్లో ఖైరతాబాద్ రాజకీయం గత పదేళ్లలో తొలి ఐదేళ్లు బీజేపీ వశమైంది. తర్వాతి ఐదేళ్లు గులాబీ పక్షానే నిలిచింది. అయితే ఈసారి నియోజకవర్గం పేరు చెబితే గుర్తొచ్చేది మాత్రం పి.జనార్దన్ రెడ్డి. ఎందుకంటే ఈసారి ఖైరతాబాద్ బరిలో ఆయన తనయ పి.విజయారెడ్డి బరిలో నిలిచారు.
1985లో కాంగ్రెస్ అభ్యర్థిగా పీజేఆర్ గెలిచారు. 1989, 1994, 2004లోనూ ఆయనదే హవా. 1990 నుంచి 1993 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కేబినెట్ ర్యాంకుతో మంత్రిగా పని చేశారు. 1994 నుంచి 1999 వరకు సీఎల్పీ నేతగా బాధ్యతలు చేపట్టారు.

### మాస్ లీడర్ అంటే పీజేఆర్..

పీ.జనార్దన్ రెడ్డి కంటే పీజేఆర్ అంటేనే అందరికీ పరిచయం. స్థానిక ప్రజలు తయారు చేసుకున్న నాయకుడు పీజేఆర్. ఖైరతాబాద్ నియోజకవర్గం మొత్తంలోని బస్తీ వాసులంతా పీజేఆర్‌ని ఆరాధ్యుడిగా భావిస్తారు. ఖైరతాబాద్ పాత నియోజకవర్గం విస్తరించి ఉన్న ప్రాంతాల్లో ఇప్పటికీ చాలా షాపుల్లో, చిన్న దుకాణాల్లో పీజేఆర్ ఫోటో ఉంటుంది.
కొన్ని ఏరియాల్లో అయితే పీజేఆర్ విగ్రహాలు కనిపిస్తుంటాయి. పీజేఆర్ పేరు చెప్పుకుని నియోజకవర్గంలో ఎందరో లీడర్లుగా ఎదిగారు. అందులో దానం నాగేందర్, తిగుళ్ల పద్మారావు గౌడ్ కూడా ఉన్నారని స్థానికులు చెబుతుంటారు.

### 9 సార్లు కాంగ్రెస్ అభ్యర్థులదే గెలుపు..

ఖైరతాబాద్ లో కాంగ్రెస్ 9 సార్లు గెలిచింది. 2014 వరకు నియోజకవర్గంలో తిరుగులేని పార్టీగా ఉండేది. తెలంగాణ ఏర్పాటు తర్వాత గులాబీ పార్టీ అధికారం చేపట్టడంతో కాంగ్రెస్ బలహీనపడింది. టీడీపీతో పొత్తు పెట్టుకుని బీజేపీ 2014లో గెలిచింది. 2018లో దానం నాగేందర్ అనూహ్యంగానే గెలిచారు.

### ఈసారి దానం గెలుపు కష్టమే..

2009లో ఖైరతాబాద్ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి కాంగ్రెస్‌కు కంచుకోటగా మారింది. 1999లో టీడీపీ, 2014లో బీజేపీ, 2018లో బీఆర్ఎస్ మినహా అంతకుముందు అంతటా కాంగ్రెస్ అభ్యర్థులదే గెలుపు. దానంకు ఈసారి అసమ్మతి సెగ తప్పట్లేదు. కాంగ్రెస్ రాకతో ఖైరతాబాద్ కాంగ్రెస్ మళ్లీ జోరందుకుంది. వేగంగా పుంజుకుంది. ఈసారి పీజేఆర్ క్యాడర్, కాంగ్రెస్ శ్రేణులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ ప్రజలంతా కాంగ్రెస్ పక్షానే నిలబడుతున్నారని సమాచారం. ఖైరతాబాద్ పరిధిలో అభ్యర్థుల గెలుపోటములను బస్తీ ప్రజలే నిర్దేశిస్తారు.

### ఖైరతాబాద్ హస్తగతం కోసం విజయారెడ్డి గురి..

మరోసారి గెలుపు కోసం బీఆర్ఎస్ ప్రయత్నిస్తున్నా, తన స్థానాన్ని తిరిగి హస్తగతం చేసుకునేందుకు కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేసింది. ఈ సందర్భంగానే పీజేఆర్ పొలిటికల్ వారసురాలు విజయారెడ్డి రాకతో పార్టీకి పునర్వైభవం వస్తుందని అంతా భావిస్తున్నారు. పార్టీకి దూరమైన పీజేఆర్ క్యాడర్, కాంగ్రెస్ కార్యకర్తలు దగ్గరవుతారని, ఫలితంగా ఖైరతాబాద్ లో మువ్వన్నెల జెండా రెపరెపలాడనున్నట్లు ఓటర్లు అంటుండటం గమనార్హం.

# రఘునందన్ రావు లుచ్చా.. ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదు

**కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలి.. ఎద్దు,ఎవుసం తెలవని సన్నాసులు**

**దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువజన గర్జనలో మంత్రి కేటీఆర్**



**సిద్దిపేట(ప్రశ్న న్యూస్ ) :** ఎన్నికల ప్రచారంలో భాగంగా దుబ్బాక నియోజకవర్గం దౌల్తాబాద్‌లో బీఆర్ఎస్ యువజన గర్జనలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... ఈ సారి దుబ్బాక కోరుతున్నాం.. రఘునందన్ ఇంటికే అంటూ వ్యాఖ్యలు చేశారు. రఘునందన్ రావు అనేక లుచ్చా మాటలు చెప్పారని.. ఇచ్చిన హామీలేవి అమలు చేయలేదని మండిపడ్డారు. ఆరోజు చెప్పిన లుచ్చా మాటలు మళ్ళీ చెబుతున్నారని అన్నారు. ఒక్క ఛాన్స్ అంటున్న కాంగ్రెసోళ్లకు సిగ్గు ఉండాలన్నారు. ఎద్దు తెలువదు, ఎవుసం తెలవని సన్నాసులు రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ అంటూ విరుచుకుపడ్డారు. రైతు బంధు దుబారా అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కొత్త సరుకు కాదని.. కొత్త సీసాలో పాత సరుకంటూ వ్యాఖ్యలు చేశారు. "ఇక బీజేపీ నుంచి మీ దగ్గర ఓ్రరుబోతు ఉన్నడు. మాటలు తప్ప చేతలు లేవు. కాంగ్రెస్ వస్తే మళ్ళీ చీకటి రోజులే వస్తాయి. ఎన్నికల తరువాత 18 ఏళ్లు నిండిన తరువాత ఆడబిడ్డలకు సౌభాగ్య లక్ష్మి అందజేస్తాం. అసర పెన్షన్ రూ.5 వేలకు పెంచుతాం.. రైతుబంధు 16 వేలకు తీసుకెళ్తాం.. సిలిండర్ 400 కే ఇస్తాం. కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్‌ను జనవరి నుంచి ఇస్తాం. అడడా చిన్న చిన్న పంచాయతీలు ఉంటాయి.. అన్ని పక్కన పెట్టి కారుకు ఓట్లు గుద్దాలి. ఢిల్లీ నుంచి షేర్లు, బబ్బర్ షేర్లు బయలు దేరిండ్లు. అయినా కేసీఆర్ భయపడటం లేదు.. సింహం సింగిల్‌గానే వస్తుంది.. గుంపులుగా ఎవస్తాయో మీకు తెలుసు" అంటూ మంత్రి కేటీఆర్ కామెంట్స్ చేశారు.

## సర్వే నెంబర్ 215 ప్రభుత్వ స్థలంలో

# అక్రమ నిర్మాణం



కాప్రా(ప్రశ్న న్యూస్) కాప్రా రెవెన్యూ మండల పరిధిలోని చక్రిపురం హై టెన్షన్ లైన్ రోడ్లో సర్వేనెంబర్ 215 ప్రభుత్వ స్థలంలో అక్రమంగా రేకుల రూములు నిర్మిస్తున్నారు, గతంలో రెవెన్యూ అధికారులు ప్రభుత్వ స్థలంగా గుర్తించి సూచిక బోర్డులు కూడా ఏర్పాటు చేశారు. అయినప్పటికీ కొంతమంది కాలనీ పెద్దలుచోటా మోటా నాయకుల అండదండలతో అక్రమార్కులు యదేచ్ఛగా రూములు నిర్మిస్తున్నారు. ఎన్నికల సమయాన్ని అదనుగా చూసుకొని అధికారులు బిజీగా ఉంటారని ఊహించి అక్రమాలకు పాల్పడుతున్నారు. ఇదే స్థలంలో గతంలో బోరు బావి వేయించారు. అనంతరం ప్రహరీ గోడ నిర్మించి ఫర్నిచర్ షాపు నిర్వహించేందుకు ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. అధికారులు చర్యలు తీసుకున్నప్పటికీ ప్రస్తుతం మళ్ళీ అక్రమార్కులు ప్రభుత్వ స్థలంలో నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం కాకుండా రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# ఆస్తులన్నీప్రజలకు పంచేందుకు సిద్ధమా : బండి సంజయ్



**కరీంనగర్ (ప్రశ్న న్యూస్) :** మంత్రి గంగుల కమలాకర్‌పై బీజేపీ నేత బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. గంగులను ఎందుకు గెలిపించాలని ప్రశ్నల వర్షం కురిపించారు. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామని.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా అంటూ బండి సంజయ్ సవాల్ విసిరారు. "గంగుల? నిన్నెందుకు గెలిపించాలి. రేషన్ మంత్రివి.. ఒక్క రేషన్ కార్డు అయినా ఇచ్చావా? బీసీ మంత్రివి? ఎంత మందికి బీసీ బంధు ఇచ్చినవ్? వడ్ల మంత్రివి? తాలు, కటింగ్ పేరుతో క్వింటాలుకు 10 కిలోలు దోచుకుంటావా? పంట నష్టపోతే పరిహారం ఎందుకివ్వలేదు? 15 ఏళ్లుగా ఎమ్మెల్యేవి.. పేదలకు ఇండ్లు ఎందుకు ఇవ్వలేదు? సిగ్గు లేకుండా పేదల ఇండ్లను కూల్చివేయిస్తావా? ఎంపీగా కరీంనగర్ అభివృద్ధి కోసం నేను తెచ్చిన నిధులివిగో.. అవినీతిపరులు ఎవరో తేల్చుకుందామా?.. ఆస్తులన్నీ ప్రజలకు పంచేందుకు సిద్ధమా?" అంటూ బీజేపీ నేత ప్రశ్నించారు. బీజేపీ అధికారంలోకి వస్తే.. వరికి మద్దతు ధర రూ.3100 ఇస్తామని బండి సంజయ్ హామీ ఇచ్చారు.

# ప్రచార ఆర్భాటమే తప్ప అభివృద్ధి జరగలేదు

**- మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్**

**- తెలంగాణలో మాఫియా రాజ్యం: కిషన్ రెడ్డి**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్ ) :** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల ప్రచార జోరుని బీజేపీ మరింత పెంచింది. ఇప్పటికే ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షా, నితిన్ గడ్కారీ, నిర్మలా సీతారామన్, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా తదితరులు తెలంగాణ ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొన్నారు. తాజాగా మహారాష్ట్ర డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కూడా ఇక్కడ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హైదరాబాద్‌లోని ముషీరాబాద్ నియోజకవర్గం దోమలగూడలో బీజేపీ అభ్యర్థి పూస రాజు తరపున పార్టీ రాష్ట్రాధ్యక్షుడు కిషన్ రెడ్డితో కలిసి ఫడ్నవీస్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఫడ్నవీస్ మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీని కూడా కేసీఆర్ నెరవేర్చలేదని ఆరోపించారు. ప్రచారం ఆర్భాటం తప్ప కేసీఆర్ వల్ల తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదంటూ బీఆర్ఎస్ సర్కారుపై విమర్శనాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమన్న ఆయన.. వచ్చే ఎన్నికల్లో బీజేపీని ప్రజలు గెలిపించాలని కోరారు. తెలంగాణలో మాఫియా రాజ్యం నడుస్తోందన్నారు కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్రాధ్యక్షుడు కిషన్‌రెడ్డి. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఎలాంటి లాభం ఉండదని, తెలంగాణలో మార్పు బీజేపీతోనే సాధ్యం అన్నారు .అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం అని దీమా వ్యక్తం చేశారు.

# కరెంటు కావాలంటే కారుకు ఓటెయ్యండి

**- మంత్రి తన్నీరు హరీష్ రావు**

**హుస్నాబాద్ (ప్రశ్న న్యూస్ )** చిగురుమామిడి మండల కేంద్రంలో మంత్రి హరీష్ రావు, బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్, బీఆర్ఎస్ ఎన్నికల ఇంచార్జ్ మాజీమంత్రి పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర యువనేత ఇంద్రనీల్ లతో కలిసి ఐ ఓ సి పెట్రోల్ పంపు నుండి చిగురుమామిడి బస్టాండ్ చౌరస్తా వరకు వేలమంది గులాబీ శ్రేణులు, ఒగ్గుడోలు, కోలాటాలు, డప్పు చప్పుళ్ళు, బతుకమ్మలు, బోనాలతో మహిళలు, యువకులు కదిలి రాగా మంగళవారం రోడ్ షోలో పాల్గొని ప్రసంగించారు. హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ మాట్లాడుతూ 2014, 2018లో ఆశీర్వదించారు నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేశాను మున్ముందు నియోజకవర్గ అభివృద్ధిపై స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళుతున్నా ఈనెల 30న జరిగే శాసనసభ ఎన్నికల్లో ప్రజలందరూ బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకు ఓటేసి హుస్నాబాద్ ఎమ్మెల్యేగా మూడవసారి భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ఎలక్షన్లప్పుడు కనబడే టూరిస్టులను నమ్మవద్దని గుట్టలు మాయం చేసేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకులు కుట్రలు చేస్తున్నారని వారి కుట్రలకు గురికావద్దని ప్రజానీకానికి తెలిపారు.హరీష్ రావు మాట్లాడుతూ సతీషన్న గెలుపు ఖాయం అయిందని అందరివాడు, పేదల పక్షపాతి, చదువుకునే పిల్లలకు అన్నం పెట్టి, ఆకలి తీర్చాడు, నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటాడు, నియోజకవర్గానికి రోడ్లు, విద్య, వైద్య మౌలిక సదుపాయాల రంగాలలో అభివృద్ధి చేసిండు ఆశీర్వదించండి అని కోరారు. ఎలక్షన్లు అంటే మూడురోజుల పండుగ కాదు, ఐదేళ్ల భవిష్యత్తు అని ఉమ్మడి రాష్ట్రంలో ఏ విధంగా ఉండే, ఇప్పుడు తెలంగాణ ఎలా అభివృద్ధి జరిగింది ప్రజలలో చర్చ పెట్టాలని, కాంగ్రెస్, ఎర్రజెండా పార్టీల ఎమ్మెల్యేలు ఉన్నప్పుడు ఏ అభివృద్ధి చెందలేదని సతీషన్న ఎమ్మెల్యేగా హుస్నాబాద్ రెవెన్యూ డివిజన్ అయింది, అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఐఓసీ బిల్డింగ్ ఓపెన్ చేసుకున్నాం, ప్రభుత్వ ఆస్పత్రి సామర్థ్యాన్ని పెంచుకున్నాం, అవసరమైన నిధులు తెచ్చుకున్నామని, చిగురుమామిడి మండలానికి గోదావరి నీళ్లు తెచ్చానని ఇంకా మిగిలిన అన్ని గ్రామాలకు ఎన్నికల తర్వాత గోదావరి జలాలు అందిస్తానని చెరువులు ఎండాకాలంలో మత్తడులు దుంకుతున్నాయి

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588